Regd. No. H/NL 28

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 9-9-1977

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 35

ఫోను : 1896

మన్నికైన డిజైన్లలో మీ పిల్లలకు సరిపడు బాబా సూట్సు, ఫ్రాక్సు, స్కైలాన్ సెట్లు సరసమైన ధరలలో లభించును.

యూసఫ్ డ్రస్సెస్

19, వెంగళరావు బిల్డింగ్స్

ట్రంకురోడ్డు - నెల్లూరు

టెలివిజను

ధరలలో ఊహించలేని

గొప్ప తగ్గింపు

సంప్రదించండి : ఫోను : 985

ఎ. బి. టెలివిజన్

A-9. రవీంద్రనగర్,

నెల్లూరు.

జనతాలో చేరేవాళ్ళు ఇక బయటపడవచ్చు!

ఆర్గురుకొత్తమంత్రులలో బ్రహ్మానందరెడ్డికోటా నాలుగు!

మా రాజకీయ విలేఖరి

రాష్ట్ర కాంగ్రెసు పునర్వ్యవస్థీకరణ ప్రారంభమయింది. ఎన్నాళ్ళనుంచో ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణ జరిగిపోయింది. మాజీ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు మునలయ్యకు చేతికందుతుందను కున్న మంత్రిపదవి ప్రెస్సుమధ్య నుండి జారిపోయింది. అందని ద్రాక్షపళ్ళవలె, మంత్రివర్గ విస్తరణ ఆయనకు రుచించ లేదు.

పాలకవర్గం కావాలనుకుంటున్న ప్రతి పక్షీయులు జనతాపార్టీ నాయకులు అయ్యపురెడ్డి ప్రభృతులు కాంగ్రెసు రాజకీయ దివాలాకోరుతనానికి మంత్రివర్గ విస్తరణ నిదర్శనంగా పరిగణిస్తారు. ఎందుకంటే మంత్రివర్గాన్ని రద్దుచేయాలని "ప్రజలు" కోరుతున్న సమయంలో, అవినీతి అక్రమ పరిపాలన వంటి తీవ్ర ఆరోపణలపై రెండు కమీషన్లు విచారణ జరుపుతున్న సమయంలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ రాజకీయ దివాలా కోరుతనం సూచిస్తుందని వారి ఆలోచన. అంతేకాక మంత్రివర్గ విస్తరణ జరగకపోతే రాష్ట్రపతి పాలన రాదని పరిపాలన అంతా సక్రమంగా సాగుతున్నట్లేనని వారి ఉద్దేశ్యమా?

అసలు ప్రతిపక్షం అంటే పాలక పక్షంలోచేసే ప్రతిదీ విమర్శించడం పరిపాటి అయింది. మంత్రివర్గం విస్తరించాలా వద్దా అనేది కాంగ్రెసుపార్టీ స్వవిషయం. విస్తరణ జరగకపోతే ప్రభుత్వ కార్యకలాపాల నిర్వాహణలో లోపం జరుగుతుంటే విమర్శించవచ్చు. కేంద్రంలో జనతాపార్టీ మంత్రివర్గ విస్తరణ చేయలేకపోయినందు వల్ల పరిపాలనలో జరుగుతున్న పొరపాట్లను కాంగ్రెసుపార్టీ ఎత్తిచూపి విమర్శించింది. అంతేగాని ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ ఏమిటి అని అడగడం, ప్రతిపక్షాల ధర్మం కాదు.

పోతే ఒక్కటే అక్కసు కారణం కావచ్చు. ఈ కొత్తవారిని మంత్రివర్గం లోనికి తీసుకొనడంవల్ల తమ వర్గంలోనికి కొందరు రావచ్చుననే ఆశ నిరాశ కావడంచేత వచ్చిన అక్కసు కావచ్చు. అందుకే రాజకీయ దివాలాకోరుతనం అని పెద్దబండరాయి విసిరారు.

ఏ మంత్రివర్గ నిర్మాణం, విస్తరణ కూడా పార్టీలో అందరిని సంతృప్తి పరచలేదు. కొందరు అసంతృప్తి జీవులుగానే వుంటారు. మంత్రిత్వంకాక అన్యమయినది ఏదీ వారికి అక్కరలేదు. మంత్రిత్వానికి ముఖ్యమయినది డబ్బు దర్జాకాదు. పార్టీకి విధేయత ముఖ్యం. తర్వాత అందులో ఒకవ్యక్తికి- ముఖ్యమంత్రికి కావచ్చు, ముఖ్యమంత్రి కాగల అభ్యర్థికి కావచ్చు - విధేయుడు కావాలి. తనకు ఛాన్సు వచ్చేవరకు వేచి వుండగల ఓపికవుండాలి. అవాంతరాలకు తల్లక్రిందులయిపోకూడదు. సమయమొస్తే లాభసాటిగా వుంటుందనుకుంటే విధేయతలు బదలీచేసినా తప్పులేదు. ఇన్ని సల్లక్షణాలున్నా అవకాశం రాకపోవచ్చు. కేంద్రంలో అమాంతంగా మంత్రి అయిన శాంతిభూషణ్‌కు యీ లక్షణాలతోపాటు అవకాశం వచ్చింది కనుక రొట్టె విరిగి నేతిలో పడింది.

నేడు వెంగళరావు మంత్రిమండలిలో చేరిన వారికందరికి ఈ లక్షణాలు అన్నీ ఉన్నాయి. అప్పుడు దొర స్వతహాగా భూస్వామి అయినా పి. వి. కి రాజా నాయకత్వాన సోషలిస్టు శాసనసభ్యుడుగా ఆంధ్ర శాసనసభకు ఎన్నికయ్యారు. మూడు నాలుగుసార్లు మంత్రివర్గ విస్తరణ ప్రసక్తి వచ్చినప్పుడల్లా ఈయనకు అవకాశం లభిస్తుందని ఆశ వుండేది. ఇన్నాళ్ళకు అది సిద్ధించింది. కలలు ఫలించిన వాడయారు. నారపరెడ్డి మాజీమంత్రి బ్రహ్మానందరెడ్డికి కుడిభుజంగా గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడయి ప్రామోషనుగా మంత్రి అయినవాడు. ఆయన అనుచరుడుగానే ఎండలోనూ, వానలోనూకూడా

—తరువాయి 6 వ పేజీలో

ఘాటైన సిగరెట్

అందరూ


నచ్చే పొగాకు

మెచ్చే సిగరెట్

ఇంపైన

పాకెట్

కోహినూర్



చట్టబద్ధమైన హెచ్చరిక:
సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం.

Statutory Warning:
CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

శ్రీ లక్ష్మీ ఇంజనీరింగు కంపెని

డీలర్సు : ఆయిల్ ఇంజన్లు, ఎలక్ట్రికల్ మోటార్లు

మెషినరీ విడిభాగములు

16/1 ఉయ్యాలకాలవవీధి, నెల్లూరు

"పాత మోటార్లు" తీసుకొని,

"సుబ్బయ్య" మోనోబ్లాకు పంపుసెట్లు

సరసమైన ధరతో మార్పిడి యివ్వబడును.

"ఫోర్డు"

"ఇంటర్నేషనల్"

"DT 14 రష్యన్"

ట్రాక్టర్లకు విడిభాగములు సప్లయి చేయబడును.

మా "ఫీల్డుమ్యాన్"

ఆయిల్ యింజన్లు

SFDA ద్వారా సప్లయి చేయబడును.

—కారంశెట్టి వెంకట్రామయ్య అండ్ బ్రదర్స్

ప్రొప్రయిటర్సు.

ఫోన్ : 1212

మీ ఇంటికి వినూత్నశోభ!

టెలిరాడ్

టెలివిజన్లు

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి - నెల్లూరు

ఇల్లు అమ్మబడును

నెల్లూరు సంతపేట, ములుమూడి బస్టాండు వద్ద 12/98 కంసాలి వీధిలోని పుమారు 80 అంకణముల ఖాళీస్థలము, మరియు అందులో మిద్దె ట్యుండిలోలి అమ్మబడును. కొళాయి, ఖాళీ కలవు.

—వివరాలకు—

పి. సూర్యనారాయణశెట్టి

12/55, ముల్లుమూడి బస్టాండు సమీపం, సంతపేట – నెల్లూరు

ఫోన్ : 1770

ఇల్లు అమ్మబడును

నెల్లూరు, ముత్తరాజావారివీధిలోని (వెల్లా కొండవారి సందు) నెం. 151 యిల్లులోని కొంతభాగము, స్థలము అమ్మబడును.

—వివరాలకు—

మంచిగాని కామాక్షమ్మ

ఇల్లు అమ్మకం

నెల్లూరు ముంగమూరువారివీధిలోని డోర్ నెం 18/203 ఇల్లు అమ్మబడును. 60 అంకణాల స్థలంలో 40 అంకణాల మిద్దెఇల్లు.

—వివరాలకు—

దట్టుపల్లి వెంకటరంగం

రిటైర్డు టీచరు,

16/148, మధ్యపతివారివీధి, నెల్లూరు

లేక

పి. కృష్ణస్వామిఅయ్యంగార్

19/78, బాలాజీనగర్, నెల్లూరు-2

ఒంగోలు డి. ము. కోర్టులో

ఓ. యస్. నెం. 168/77

కసేటి శ్రీనారాయణ —వాది

Vs

1. కొరస్వామి, ఉ. స్. శివలింగం,

2. వై. పెదవెంకటేశ్వర్లు —ప్రతివాదులు

డి-1. దొరస్వామి. ఉ. స్. శివలింగం. సన్ ఆఫ్ దొరస్వామి పిళ్ళె, రైల్వే ఉద్యోగం, విజయవాడ.

1-వ ప్రతివాదికి నోటీసు నిమిత్తము వాయిదా తే 28-9-77 దీకి వేసియున్నది, ఆ రోజు ఉదయం 11 గంటలకు ఒకటవ ప్రతివాది పై కోర్టుకు హాజరు కావలెను. లేనిచో ఎక్సుపార్టీ చేయబడును.

—కొంపల్లి వెంకటసుబ్రహ్మణ్యం వాదితరపు అడ్వకేటు

కండ్లేరుమీద రిజర్వాయరు నిర్మిస్తే రాపూరు దరిద్రం తీరిపోతుంది!

సోమశిల, గండిపాళెం ప్రాజెక్టుల్లో ప్రారంభోత్సవాలు చేసిపోవడానికి వచ్చిన నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడ్ని 30 తేది ఉదయం మార్గమధ్యంలో పొదలకూరులో ఆపి, రాపూరు రైతుల ద్వారా ఒక వినతిపత్రం యిప్పించారు ఎమ్మెల్సీ శ్రీ ఆనం సంజీవ రెడ్డి.

ఆ వినతిపత్రంలో రాపూరు తాలూకా రైతుల పక్షంగా కోరింది-చెల్లటూరు సమీపాన, కండ్లేరు నదిమీద ఒక రిజర్వాయరు నిర్మించమన్నారు. దాన్ని గూర్చి మంత్రి గారు ఏమాత్రం శ్రద్ధవహించబోతున్నారో తెలియదుగానీ, కాస్త లోతుగా విచారిస్తే అది రాపూరు తాలూకాకు మరొక సోమశిల కాగలదని అనిపించింది. కండ్లేరు నదివల్ల మంచినీటి పారుదల సౌకర్యం రాపూరు తాలూకాకు ఉన్నా, ఆ ప్రాంతాన్ని ఎప్పుడూ కరువుకాటకమే, అష్టదరిద్రమే. ప్రభువులు దయదలచి ఈ రిజర్వాయరు గనుక కడితే, రాపూరు తాలూకా కరువు తీరిపోతుంది; ముక్కారు పండి కోవూరు నెల్లూరు తాలూకాలకు దీటుగా తయారు కానూ అవుతుంది.

కండ్లేరు రిజర్వాయరువల్ల ముఖ్యంగా లాభపడే గ్రామాలు చెల్లటూరు, అదూరు పల్లి, రామాపురం, కనగలూరు, దగ్గవోలు, తుమ్మలతలపూరు, మలిచేడు కలిచేడు. ఈ గ్రామాలలోని హెచ్చుతక్కువ 4 వేల ఎకరాలకు ఈ రిజర్వాయరు నీరు అందివ్వడమేగాక, తాలూకా మొత్తంమీద ఇంకా 14 వేల ఎకరాలను సాగులోకి తీసుకరా గలముకూడా!

ఈ రిజర్వాయరుకు సంబంధించి గత సంవత్సరమే పి. డబ్ల్యు. డి. వారు ఇన్వెస్టిగేషన్లు జరిపినారట. కండ్లేరునదిమీద మట్టి కట్ట వేయిస్తే, 900 ఎకరాల ఆయకట్టుకు నీటిసరఫరా స్థిరీకరించడమేగాక, అదనంగా 12 వేల ఎకరాల మెట్టను సాగులోకి తేవచ్చునని తేల్చారట. అప్పట్లో ఈ పథకాన్ని రెండు దశల్లో పూర్తిచెయ్యాలనుకొన్నారట.

ఐతే ఆ ఇన్వెస్టిగేషన్ యింకా పూర్తి కాకమునుపే మరొక కొత్త ప్రతిపాదన వచ్చినట్లుంది. సోమశిల దక్షిణకాల్వనుండి 10 టి. ఎం. సి. అడుగుల నీటిని రిజర్వాయరులో నిల్వచేస్తే, ఇఱ్ఱవిల్లక ఎకరాల అదనపు ఆయకట్టు సాగులోకి రాగలదనే ప్రతిపాదన పరిశీలించబడింది.

ఏమైనా ఇది ప్రతిపాదనల దశలోనే నిలిచిపోయింది; కాగితంమీదినుంచి కార్యరూపానికి వచ్చే అవకాశమే లేకుండా పోయింది. రాపూరు రైతాంగానికి దీనిమీద ఆశలైతే ఉన్నాయికానీ నెరవేరే సూచనలేవీలేక గమ్మున వుండిపోయినట్లున్నారు. రాపూరు ఎమ్మెల్యే శ్రీ నువ్వుల వెంకటరత్నంనాయుడికి అసలు దీన్నిగురించి తెలుసో, తెలియదో; తెలిసీ మనకెందుకొచ్చిన బెడదలెమ్మనుకొన్నాడో, తెలియక ఊరుకుండిపోయాడో; ఏమో!

సరేపోనివ్వండి; ఆనం సంజీవరెడ్డి ఈ ప్రతిపాదనను ప్రభుత్వదృష్టికి తేవడానికి పూనుకొన్నాడు. రాపూరు రైతులను సమీకరించి, వారిద్వారా మంత్రికి వినతిపత్రం యిప్పించాడు. స్పీకరు శ్రీ రేబాల దశరథరామరెడ్డికూడా ఈ రిజర్వాయరు వివరాలు తెలుసుకున్నారు.

ఆ హడావుడిలో మంత్రిగారు ఏం విన్నారు, ఏం తెలుసుకున్నారోగానీ, హామీమాత్రం ఇచ్చారు. ఈ రిజర్వాయర్ను సోమశిల ప్రాజెక్టు క్రింద చేర్చించడానికి వీలవుతుందేమో పరిశీలించబోతామని ఆయన అన్నారు. దీని నిర్మాణానికి దాదాపు 6 కోట్ల రూపాయలు ఖర్చుకాగలదని అధికార్ల అంచనా. అంతమొత్తం విడిగా మంజూరుచేయడం వీలవుతుందా?– అన్న దొరకపందేహం వుంది కాబట్టి, మంత్రిగారన్నట్టు దీన్ని సోమశిలలో చేర్చడమే సులువు.

హైదరాబాదులోనేగాక, ఢిల్లీస్థాయిలో కూడా కాస్త గట్టిగా ప్రయత్నించి, ప్లానింగ్ కమీషన్ వగైరా ముఖ్యులతో చెప్పి, ఈ రిజర్వాయర్ను సోమశిల అంతర్భాగంగాచేయిస్తే, రాపూరు దరిద్రం తీరిపోతుంది.

మంత్రి కృష్ణమూర్తినాయుడు సోమశిలలో ఆర్.ఫీడర్ కెనాల్ త్రవ్వకాన్ని ప్రారంభోత్సవం చేసిన తర్వాత గండిపాళెం వెళ్లారు. గండిపాళెం ప్రాజెక్టువల్ల మునిగిపోయే బొడేపల్లి, గన్నేపల్లి, చెర్లోపల్లి గ్రామాలను తరలించి, సరికొత్త ప్రభుత్వం ఆ గ్రామస్థులకు స్థలాలిచ్చి కాలనీ కట్టించింది. 'వెంగళరావు నగర్' (ఆ పేరుతో ఎన్ని నగరాలో!) అని పేరుపెట్టిన ఆ కాలనీని 30తేదీ మంత్రి కృష్ణమూర్తినాయుడు దివ్యసందర్శించారు.

మంత్రులు : వినతులు

ఉదయగిరి ఎమ్మెల్సీ శ్రీ పి. వెంకురామయ్య సభను అధ్యక్షించారు; బలహీనవర్గాలకు ఇళ్లస్థలాలు, భూముల పట్టాలు ఇవ్వడంలో అవకతవకలు జరుగుతున్నాయని విమర్శించారు. అవునుమరి, విమర్శించడంవరకైనా చెయ్యకపోతే శాసనసభ్యులెట్లా అవుతారు? కాలనీలో మునుపు వేయించిన అరు బోరింగ్ బావులుకాక, అదనంగా మరొక రెండు బావులు వేయించగలమని మంత్రి చెప్పారు. కరెంటు వగైరా సౌకర్యాలు కల్పిస్తామని వాగ్దానం చేశారు. బొడేపల్లి సర్పంచ్ శ్రీ నారాయణరెడ్డి స్వాగతపత్రం యిచ్చారు.

—కొరవ శివ సేనో

పెండ్లిండ్లు

గూడూరు సత్యాగ్రహి, గంభీరమానసుడు స్వర్గీయ ఏనుగ నరసారెడ్డిగారి మనుమరాలు; ఖిద్ది సత్యాగ్రహి, సౌందర్యోపాసకుడు, ఆజాతశత్రువు స్వర్గీయ బెజవాడ వెంకటకృష్ణారెడ్డిగారి దౌహిత్రి; విద్యుచ్ఛక్తి శాఖ విజయవాడ డివిజనల్ ఇంజనీరు శ్రీ ఇ. వై. కె. రెడ్డి పుత్రిక; పేదూరు–శ్రీ తిక్కవరపు శివకోటారెడ్డి పుత్రుడు సనత్‌కుమారరెడ్డికి 31 తేది వుదయం టవునుహాలులో వివాహం జరిగింది.

అమ్మాయి మేనత్త మరదలుకుమార్తె కాబట్టి కావోలు, ఆర్. డి. ఆర్. మనుమరాలి పెళ్ళికి వచ్చిన ముఖ్యమంత్ర్యాది అమాత్యబృందం ఈ పెళ్ళికూడా తొంగి చూచింది. మొత్తానికి ఆరోజు కార్ల 'కేక వాళ' టవునుహాలు, కస్తూరిదేవి విద్యాలయం మధ్య ఆసుపోశాయనుకోండి!

*

చిన్న ప్రెస్‌వర్కరుగా జీవితాన్ని ప్రారంభించి, పెద్ద ప్రెస్ ఓనరుగా స్థిరపడిన గూడూరు మిత్రుడు శ్రీ ఎస్. దంగల్‌రాయ్ కుమారుడు శిరీష్‌కుమార్‌కు గూడూరు మాజీమున్సిపల్ వైస్‌ఛేర్మెను, మైకావ్యాపారి శ్రీ పూడి వీరరామయ్య అన్నకుమార్తె విజయలక్ష్మికి 31 తేది గూడూరు టి. టి. డి. సత్రంలో పెండ్లి జరిగింది.

అంతకు ముందు వీరరాఘవయ్యగారి మనుమరాలు, పూడి వేణుగోపాల్ కుమార్తె విద్యుల్లతకు కోవూరు, గాదిరాజు సుబ్బరామయ్య కుమారుడు శ్రీనివాస రావుకు 24 తేది కోవూరు కోదండరామాంజనేయస్వామి ఆలయంలో పెండ్లి జరిగింది.

*

నెల్లూరు మాజీ మున్సిపల్ కౌన్సిలరు, పెద్ద బంధువర్గం కల్గిన నిర్మలమైన మనిషి శ్రీ కోలగోవిందరావు తనయ నాగమణికి; రాజమండ్రి, శ్రీ సామినేని నరసింహారావు నాయుడు కుమారుడు సాయిప్రసాద్ బాబుకు 27 తేది సంతపేటలోని కన్యాదాత గృహంలో వివాహం జరిగింది.

*

స్కూటర్లు, మోటారు సైకిళ్ల నెల్లూరు వ్యాపారసంస్థ మెసర్స్ గోల్డ్‌ఫీల్డ్స్ నిర్వాహకుడు, సహృదయుడు శ్రీ బందా శివ రామకృష్ణశర్మ (బి. ఎస్. శర్మ) తన కుమార్తె రాజేశ్వరికి, తన బావమరిది శ్రీ రావుల హరిప్రసాదరావు (బీగాల) కుమారుడు ఆర్. వి. ఎస్. చక్రవర్తితో సెప్టంబరు 2 తేది మద్రాసులో కళ్యాణం జరిపారు.

*

నర్రవాడ సర్‌పంచ్, చైతన్యము, వ్యక్తిత్వముకల్గినరాజకీయవాది శ్రీ మాదాల తిమ్మయ్య తన తమ్ముడు, తన కుమార్తె వివాహాలను 31 తేది నెల్లూరులో జరిపారు.

'ఆంధ్రసేన' ఫేమ్ శ్రీ మాదాల జానకిరాంకు, తూర్పు కంభంపాడు శ్రీ దప్పిరి దలమానాయుడు పుత్రిక సూర్యావతి –ఒకజంట.

తిమ్మయ్య కుమార్తె విజయలక్ష్మి, నెల్లూరులో స్థిరపడ్డ ఉదయగిరి ప్రవాసి శ్రీ యేనుపాటి మాలకొండయ్య కుమారుడు తిరుపాలు –రెండవజంట.

మధ్యతరగతి పెళ్ళిళ్ళు; ఎంతో ఆత్మీయంగా వుండినాయి.

*

పొగతోట సబ్‌పోస్టుమాస్టరు శ్రీ మాచిరిపూడి గోపాల్ పుత్రిక ఉమ (బి. కాం.)కు, మద్రాసు హిందూ థియొసాఫికల్ హైస్కూలు రిటైర్డ్ హెడ్మాస్టరు శ్రీ ఎ. సుబ్బరామయ్య కుమారుడు, మద్రాసు యునైటెడ్ కమర్షియల్ బ్యాంకి

—కొరవ శివ సేనో

భారతదేశమంతటా ప్రఖ్యాతిగాంచిన

టెలిరాడ్ వారి

టెలివిజన్లకు



సంప్రదించండి

రేడియో & టి.వి. సెంటర్

14, వెంచురామానాయుడు బిల్డింగ్స్.

నెల్లూరు-1

ఫోన్ : 1412

మీరే ఎంచుకోండి!

మీకు కావలసిన ఉడెన్, స్టీలు ఫర్నిచరు, స్టీలు బీరువాలు మరియు ఆఫీసు ఫర్నిచరు లభ్యమగును.

విచ్చేయండి :

హౌస్ బ్యూటి ఫర్నిచరు

మునిసిపల్ బిల్డింగ్స్

వి. సి. పార్కు - నెల్లూరు

శుభవార్త

మేము నిర్వహించు టెలివిజన్ మరియు మోటారుసైకిల్ సంయుక్తస్కీములో 25-8-77 తేదినుండి క్రొత్త సభ్యులను చేర్చుకొనుచున్నాము. కాన సభ్యులుగా చేరదలచినవారు త్వరపడి మాతోసంప్రదించి మా స్కీములో సభ్యులు కాగోరుచున్నాము.

నెలకు రూ 100 లేక రూ 50

ప్రతినెలా జరుపు లక్కీ "డ్రా" లలో

ప్రైజులు మరియు 1 రూపాయ వడ్డీతో అప్పులు పొందండి.

జనతా ఎంటర్‌ప్రయిజస్

రూము నెం. 12, జె. వి. బిల్డింగ్స్

ట్రంకురోడ్డు - నెల్లూరు

సత్పరిణామం

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఎంతగా ప్రచారం చేయబడుతూందో, అంతగా ఏమ అర్థంకాకుండానూ వుంది. అన్నేళ్ళుగానున్న వెల్తి దీంతో పూరించబడిందని, రాష్ట్రంలో కాంగ్రెసు ఐక్యతకు, పటిష్టతకు, తద్వారా ప్రభుత్వ స్థిరత్వానికి ఇది దోహదం చెయ్యగలదని కొందరు భావిస్తున్నారు. మరికొందరు— ఇంత కొద్దినెలలలోనే ఈ మంత్రివర్గం వైదొలగి పోబోతుండగా ఇప్పుడు విస్తరణ అవసరం ఏమి, అప్రజాస్వామికమని విమర్శిస్తున్నారు.

ఏదైనా, రాష్ట్ర రాజకీయాలలో ఇవాళ పెద్దదిలుపు కాంగ్రెసుపార్టీకి ఆవారిగా అంతటి పోటీ ప్రాబల్యం కంగా పరిణమిస్తున్నాయి. ఏ ముఖ్య మంత్రి గద్దె ఎక్కినా, ఏ మంత్రివర్గం పతనమైనా, అందుకు ప్రధానకారణం కాంగెసు కలతలే! కాంగ్రెసువారు అధికారంకోసం ఎంతకైనా వెనుదీయరు, ఎంతగానైనా దిగజారగలరు అనేపేరు బాగా వ్యాపించింది. ఒక్కొక్కసారి ఈ మంత్రాపోరాటాలు తీవ్రరూపందాల్చి, ఉద్యమాలకు ఊపిరిపోసేదిగాకాపోయి, రాష్ట్రాన్ని ప్రజాజీవితాన్ని అల్లకల్లోలం చేయడమేగాక, రాష్ట్ర మనుగడకే ముప్పుగా తయారైంది కూడా - అనిపించేదాకా పోవడంకూడా గతం 'అనుభవం' దాము. ఇలా పరకాంగ్రెసు నాయకులు తమవైలొంది విరివిగా 'వెనకటి గుణ మేలమాను' అన్నట్లే వ్యవహస్తున్నారు. ఇది వారి సహజమైనది అయిపోయింది. అందువల్లనే కాంగ్రెసు నాయకులవల్ల - అసలు మొత్తం రాజకీయాలవల్లా ప్రజలలో చులకన ఏర్పడింది. అధికారంకోసం కాదనే స్వార్థపరుల - అనే భావం కల్గింది. పదవులకోసం, అధికారంకోసం వారు పడుతున్నపాట్లు చూస్తుంటే, ఎవరికైనా ఆ భావం కల్గడం సహజమే. కేంద్రంలో కాంగ్రెసు పతనమైపోయి, చిన్నాభిన్నమైపోయి, నైతికంగా నాశనమైపోతున్న ఈ తరుణంలో కూడా కాంగ్రెసువాదులెంత నీచంగా, హేయంగా ప్రవర్తిస్తున్నారో కర్ణాటకను చూస్తే అర్థమవుతుంది ఇంకా కాంగ్రెసువారిలో పరివర్తన, పశ్చాత్తాపం కల్గలేదే-అనిపిస్తూంది.

కేంద్రంలో కాంగ్రెసుకు ఈ దుర్గతి పట్టిన తర్వాత, దాని ప్రభావం మన రాష్ట్రంమీదకూడా ఉండక తప్పదని ఐక్యతలు ఊహించారు. ఇక్కడా కర్ణాటకలోవలెనే— అసంతృప్తులు అసమ్మతీయులు ఉన్నా, అవకాశంకోసం కాచుకొనివున్నారు. తాత్కాలికంగా కల కలం కనిపించింకూడా! రాష్ట్ర రాజకీయాలు దద్దరిల్లక తాయేమోననే సందేహం సర్వత్రా ఉండింది.

ఐతే కాంగ్రెసునాయకులు కట్టుతో, సమయజ్ఞతతో, సంయమనంతో వ్యవహరించడంవల్ల పార్టీ ప్రమాదం తప్పింది, వరుపూరక్కంది. అంతేకాదు రాష్ట్రంలో కాంగ్రెసుకు పటిష్టతకూడా ఏర్పడింది. దాని పర్యవసానమే మంత్రివర్గ విస్తరణ. రాష్ట్ర రాజకీయాల్లో ఉత్తర దక్షిణ ధృవాలుగా వుడిన రెండువర్గాలు ఈ మంత్రివర్గవిస్తరణతో ఐక్యమయ్యాయి. అంటే కాంగ్రెసులోని ముఠాల ప్రాబల్యాన్ని ఇది చాలావరకు తుడిచివేయగల్గిందన్నమాట. ఇది మూన్నాళ్ళ ముచ్చట అయినా, అల్పకాలికమైనా, రాష్ట్ర రాజకీయాలలో ఎంతో కల్మషాన్ని కలతలను రూపుమాపి, కలతలేరేట్టు చెయ్యగల పరిణామం.

ఐతే దీన్ని కొందరు— ముఖ్యంగా జనతా నాయకులు — విమర్శిస్తున్నారు. త్వరలో శాసనసభ రద్దుకాబోతుండగా ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ మంచిది కాదని వారంటారు. మంత్రివర్గ విస్తరణ కానీ, పునర్వ్యవస్థీకరణ కానీ ముఖ్యమంత్రి అనుకూలంమీద, అవసరంమీద ఆధారపడివుంటాయి. పరిపాలనా సౌలభ్యాన్నిబట్టీ, రాజకీయమైన సర్దుబాట్లకోసంకానీ మంత్రులను తగ్గించడమో – లేదా తొలగించడమో – జరుగుతూవుంటుంది. తన ప్రభుత్వాన్ని పటిష్టంగా నిర్వహించుకో వలసినబాధ్యత గల్గిన ముఖ్యమంత్రికి ఆ స్వేచ్ఛ వుండాలి. ఫలానా సమయంలో మంత్రివర్గం విస్తరించకూడదు అనే నియమం, సూత్రం ఎక్కడాలేదు. కాబట్టి దీన్ని విమర్శించడం సబబుకాదు, సముచితమూకాదు.

ఈ విమర్శల అంతరార్థమేమిటో తెలియకపోలేదు. ఈ విమర్శలనుబట్టి కాంగ్రెసుపార్టీ ఐక్యతకు ఈ విస్తరణ ఎంతదోహదకారి కాగలదో అర్థమవుతుందికూడా! కాంగ్రెసు అనైక్యత, ముఠాకలహాల మీదనే తమ ప్రాబల్యం ప్రాముఖ్యం పెంచుకోదలచినవారికి ఇది మింగుడుపడకపోవడం సహజం.

కానీ చిత్రం ఏమిటంటే— జనతాపార్టీకి చెందిన అగ్రగురు శాసన సభ్యులు ఈమంత్రివర్గ విస్తరణను ప్రజలను మోసంచెయ్యడంగా వర్ణించారు. ఇందులో మోసమేమిటో వారు వివరించలేదు. 'మోసం' అనే ఆరోపణతో ప్రజలను మభ్యపెట్టడం మాత్రం కనిపిస్తూంది. ఐనా, కాంగ్రెసుపార్టీలోని తన వ్యతిరేకులను కొగలించుకోడానికి ముఖ్యమంత్రిచేసిన ఎత్తు ఇది-అని వారు ఆరోపించారు. పార్టీలోని తన వ్యతిరేకులను రాబట్టుకొని, అందర్నీ ఒక్కత్రాటిమీద నడిపించడం నాయకుడి కర్తవ్యం. పార్టీలో కలతలు రూపుమాపి, తనపట్ల వ్యతిరేకత లేకుండా చేసుకోవడం నాయకుడి అవసరం. వెంగళరావుగారు కాంగ్రెసు నాయకుడుగా అదనే చేశారు. ఇది జనతా నాయకులకు ఇష్టంలేకపోయింది. కాంగ్రెసువారు ఐక్యంగా వుంటే, ఐలేదాలు ముఠాకలహాలు లేకుండావుంటే, తమకు ఇబ్బంది అని వారు భావిస్తున్నట్లు ఈ ప్రకటన స్పష్టం చేస్తూంది. దీన్నిబట్టి వీరిధోరణి ఏమిటో ఊహించుకోవచ్చు.

జనార్క రైతు

జనతానాయకుల సంగతెల్లావున్నా, మాజీ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మునలయ్యకూడా తొందరపడి, ఈ చర్యను విమర్శిస్తూ ప్రకటనివ్వడం అన్యాయం. ఐతే త్వరలోనే ఆయన తనతప్పును సరిదిద్దుకొన్నారు. ముఖ్యమంత్రి వెంగళరావుగారి దక్షతకూడా ఇదొకటిచిన్నం.

ఏమైనా ఈ మంత్రివర్గ విస్తరణతో అంతర్గతమైన కాంగ్రెసు అంతఃకలహాలు శాశ్వతంగా రూపుమాసిపోయి, రాష్ట్రంలో కాంగ్రెసు బలంగా ఐక్యంగా నిలిచి, సమర్థవంతమైన పాలన నివ్వగలదని ఆశిస్తాము.

మాగోడు వినండి!

మేము రజకులం, హరిజన గిరిజనుల కన్నా హీనంగా హేయంగా బ్రతుకుతున్న వాళ్ళం. మాకు ప్రభుత్వం ఏసౌకర్యమూ కలిగించలేదు. షెడ్యూల్డు కులాల జాబితాలో మమ్మల్ని చేర్చలేదు. ఆ దయకు కూడా మేము అర్హులం కాలేకపోయాము

జనవాణి

మాలో చదువుకొన్నా ఉద్యోగాలు దొరక్క కష్టాలువడుతున్న వారెందరోమంది ఉన్నారు. ఆర్థికంగా సాంఘికంగా మేమెంతో వెనుకబడివున్నా మాకు ప్రభుత్వంనుంచి ఎట్టాంటి సహాయమూ అందడంలేదు. మాకంటే మెరుగుగావున్న కులాలకు చెందినవారికి విద్య, ఉద్యోగాల విషయాల్లో ప్రభుత్వం సహాయంచేస్తున్నది కానీ, మా దురదృష్టం కాబోలు, మమ్మల్నిమాత్రం చిన్నచూపు చూస్తున్నది.

మమ్మల్ని దృష్టి గమనించండి.

గూడూరు　　　　—ఎల్. వి. ఎస్.

★

శిస్తులకు పాస్ పుస్తకాలు

ఈనాటికీనా పల్లెల్లో రైతులకు తాము ఎంతశిస్తు కట్టాలో తెలియదు. కరణం ఎంతవ్రాసివుంటే అంతా శిస్తుమూసు కొని కట్టి రశీదు తీసుకోవల్సిందే! ఇళ్ళ పన్నులకు, కరెంటుకు ముందుగా యింత కట్టాలని బిల్లులు, నోటీసులు యిచ్చినట్లే శిస్తులకు కూడా ఫలానా వసలీకి ఇంత కట్టాలి—అని తెలిపే నోటీసులు యిచ్చే పద్ధతిని ప్రవేశ పెడితే బాగుంటుంది.

రేడియో లైసెన్సులు, పోస్టల్ సేవింగ్స్ వగైరాలకు యిస్తున్నమాదిరి, శిస్తుకుకూడా ప్రతిరైతూ ఒక పాస్‌బుక్కు తప్పనిసరిగా తీసుకొనే ఏర్పాటుచేసి, అందులో శిస్తు,

— కొరవ 5 వ పేజీలో

సహకార వ్యవసాయ క్షేత్రాలకు సాంకేతిక సలహాలు యివ్వాలి!

జిల్లాలోని సహకారసంయుక్త వ్యవసాయ క్షేత్రాలను గూర్చిన మీ వ్యాసం సకాలంలో చేసిన ఒక హెచ్చరికగా, ఆలోచనాప్రేరకంగావుంది. షుమారు 500 క్షేత్రాల్లో, 60 వేల ఎకరాల భూమిని, సహకార వ్యవసాయంపై మోజులేని, మేనేజ్‌మెంటు అనుభవంలేని పేదలకిచ్చి విజయవంతంగా నిర్వహించడం సామాన్య విషయమేమికాదు. జిల్లాకలెక్టరు అర్జున రావుగారు వేలాది పేదల అభివృద్ధికి దోహదంచేసే ఉద్దేశంతో తలపెట్టిన ఈ బృహత్తర యత్నం అభినందనీయం.

ఐతే ఇటువంటి ప్రయోగాలు గతంలో విఫలమయ్యాయని, కమ్యూనిస్టు దేశాల్లోకూడా అనుకున్నంత ఫలితాలనివ్వలేదని మీరు వ్రాశారు. అది సరికాదు. కమ్యూనిస్టుదేశాల్లో కొన్ని ఏళ్ళవ్యవధిలో రైతును మెప్పించి ఒప్పించి, ముక్కచెక్కలుగా ఉన్న భూముల్ని పెద్దపెద్ద క్షేత్రాలుగా సమీకరించారు. తన ఆరవయ్యేళ్ళ అనుభవంలో సోవియట్ యూనియన్‌లో సహకార వ్యవసాయం ఎంతగానో అభివృద్ధి చెందింది; కష్టించి పనిచేసే రైతాంగం దోపిడీపీడన లేని వ్యవస్థలో సర్వతోముఖంగా పురోగమిస్తూంది. అందువల్లనే నూతనంగావచ్చిన సోషలిస్టుదేశాల్లోకూడా సహకార వ్యవసాయక్షేత్రాలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రరూపాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నారు.

'నాది' అనే అపేక్షలేనవుడు ఇటువంటిప్రయత్నం సఫలం కాలేదని వ్రాశారు. సభ్యులకు అమ్ముకునే అవకాశంలేకుండా దేశారేకానీ టీజా కట్టాలిచ్చి, తనభూమిలో పండిన పంటను తానే యజమాని అమ్మే అవకాశం కల్పించాము. ఇంతకంటే ఉత్తమమైన, ఆచరణయోగ్యమైనమార్గం మరొకటిలేనిమాట వాస్తవం.

ఈ భూములు—ప్రభుత్వ బంజర్లయినా మిగులు భూములైనా—అన్నీ ఊసరవెల్లి క్షేత్రాలే; లేనా. వెంటనే ఫలితాలివ్వని, వ్యవసాయ యోగ్యంకాని భూములు. వాటి అభివృద్ధికి చాలాఖర్చు చేయవలసివుంటుంది. అందులో కొన్ని కోట్ల దుర్వినియోగం జరుగుతూందికూడా.

మేము-మీరు

ఐతే అన్నిచోట్లా, అంతా దుర్వినియోగం అవుతూందనికాదు. ఉదాహరణకు— కోవూరు తాలూకా వేగూరులో 20 ఫిల్టరు పాయింట్లు యిచ్చి సరఫరాచేశారు. తర్వాత ఆ భూముల్లో రెండుపంటలు పంటలు పండించి చాలా లాభపడుతున్నారు.

ఐతే ఎక్కువ ప్రాంతాల్లో భూములు లోపంవల్ల, యాజమాన్యం లోపంవల్ల సత్ఫలితాలనివ్వడంలేదు. పై అధికారుల ఆదేశాలు అమలు జరపడమేకాక, సంఘ సభ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వాటిని తొలగించే విధంగా ప్రభుత్వం ఉండాలి సంఘాలను ప్రజాతంత్రంగా నడపాలి.

మొదటి విషయం— కాంగ్రెసు ప్రభుత్వానికిగానీ, జనతాప్రభుత్వానికీ ఇది మనసుకెక్కని మనువు. ఏదో ప్రచారానికి సోషలిజమేగాని, సహకార వ్యవసాయం అభివృద్ధి చెయ్యాలన్న ఉద్దేశం వారికిలేదు. వ్యవసాయానికి అవసరమైన ఎరువులు మందుల ధరలుపెంచి, పంటకు గిట్టుబాటు

—కొరవ 5 వ పేజీలో

పరిశ్రమల స్థాపనకు ముమ్మర కార్యక్రమము

నెల్లూరు జిల్లా పరిశ్రమలశాఖ వారిచే జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రారంభ సమావేశ తే 26-9-1977 ది నుండి తే 11-10-77 ది వరకు మరియు అంత్య నిర్ణయ కార్యక్రమము తే 16-1-1978 ది నుండి తే 24-1-1978 ది వరకు జరుపబడును.

కావున ఉత్సాహవంతులైన వారెల్లరును ఈ సదవకాశమును వినియోగించుకొని పరిశ్రమలు నెలకొల్పి పారిశ్రామాభివృద్ధికి తోడ్పడ ప్రార్థన.

కార్యక్రమము మరియు స్కీముల వివరములకు స్వయముగాగాని, ఫోనుద్వారా గాని ఈ క్రింది చిరునామావారిని సంప్రదించవచ్చును.

ఇట్లు,

పరిశ్రమల డిప్యూటీ డెవలప్‌మెంటు ఆఫీసరు

ఫోన్ నెం 503　　　　రామమూర్తినగరు – నెల్లూరు

రాండి, దయచేసి రాండి.

తమకు కావలసిన వస్త్రములన్నీ

అందించగలము.

తమవారు:

బాంబే డయ్యింగ్ షో రూమ్

ట్రంకురోడ్డు (1039) నెల్లూరు

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

అవినీతి నిరోధకశాఖ వలలో కరణాలు!

అవినీతి నిరోధకశాఖ వలలో ఇటీవల పెద్ద చేపలేమీ పడుతున్నట్లు లేదు; చిక్కిలా కల్లా పల్లె కరణాలు చిక్కుకుపోతున్నారు. ఈ వలలో పడిన లేటెస్టు కరణం-నెల్లూరు టౌన్ II కరణం. అయన్ను 2 తేది పట్టుకొని పట్టారు లేరు.

అవినీతి నిరోధకశాఖ మొట్టమొదటగా పట్టుకొనిపోతే, కరణాన్ని వలలో వేసుకున్నది తర్వాత మాదిరివూరి, బసవాయపాలెం, దంపూరు ... ఈ విధంగా అనేకమంది కరణాలు పట్టుబడిపోయారు! అవినీతి నిరోధకశాఖ పూర్తిగా కళ్ళుతెరిస్తే, ఒక్క కరణమూ తప్పించుకోలేడు. ప్రభుత్వోద్యోగి ఎవరుగాని తప్పించుకోగలరా అంటే అది వేరేప్రశ్న; కరణాలు చిక్కడానికి మాత్రం సులభం. వారి ఉద్యోగ స్వభావమే అటువంటిది!

గ్రామోద్యోగులు జీతాలు తక్కువ; బాధ్యతలు ఎక్కువ. వారిలో కూడా కరణాలకి ఇంకా బాధ. క్షణం తీరికలేదు, దమ్మిడీ ఆదాయం లేదు అంటారే... అటువంటి ఉద్యోగం వారిది. రోజుకు ఎన్ని కాయితాలు చేసినా ఎందుకు అధికార్లకు చాలదు చెప్పాలో. గ్రామానికి వచ్చే అటువంటి వారికి ఎందరికి భోజనాలు ఫలహారాలు సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సి, ఎన్నిపార్టీ కాలా ఫీసను సందర్భాలల్లో... తమాషా కాదు. నీతినిజాయితీ మాత్రం పట్టుదలతో తీసుకుంటే కరణం జీతంతో బాను బ్రతకలేకపోవడమే కాదు, అటు నిత్యం సంపాయించే ఆదాయం కూడా కాలేదు. కరణాలకి వచ్చే వారు ప్రతి కరణ పల్లె వాసులని, ప్రజాసేవకా గౌరవానికో పట్టేవారుగా వుండరు. అటువంటి కరణం ఇన్ని అదాయపు మార్గాలుకే దేవులాడగలడా? అన్యమార్గాలంటే అవినీతి మార్గాలనేది వేరేగా చెప్పనక్కరలేదు. కరణాలలో కొత్త అవినీతి చోటుచేసుకోలేదు; తరతరాలుగా వున్నదే ఇప్పుడూ కొనసాగుతున్నది. అంతేయిగా ఆ తవరకు అవినీతి నిరోధకశాఖవరకు పోయేది కాదు. కాలం మారిందికాబట్టి, ప్రజల్లో చైతన్యం హెచ్చింది కాబట్టి, అమాయ్యను కరణాలు గుర్తించడం లేకపోబట్టి వారు నేరస్తులవుతున్నారు, అవమానం పాలవుతున్నారు, బ్రతుకు దెరువు కోల్పోతున్నారు!

వేలు, లక్షలు గుంజే లంచగొండులైన పెద్దవుద్యోగులు, అధికార్లు వుండగా, చీమలు దోమలు అయిన కరణాలమీద ధ్వజమెత్తడం అన్యాయమనిపించవచ్చు. కాని అవినీతి అనేది పరిమాణంతో సంబంధంలేనిది; రూపాయి అయినా లంచమే, లక్ష అయినా లంచమే. అందువల్ల కరణాలను పట్టుకోవడం తప్పని ఆక్షేపించలేము. అయితే పార్టు టైం వుద్యోగులుగా స్వల్ప వేతనాలిచ్చి, ఆ దరిద్రం చేయించు కొంటూ, ఆ నీతి మార్గాలతప్ప బ్రతకడానికి వీలులేని పరిస్థితులు కల్పించిన ప్రభుత్వాన్ని ఏమనాలి? ఇదిగాక, కరణం అవినీతికి పాల్పడినాడంటే, అది పైఅధికారికి తెలిసే, అతని భాగస్వామ్యంతోనే జరుగుతుందికాని, స్వతంత్రంగా అతనేమీ చేయలేడు. కాని దెబ్బతినేది కరణానిది, దొరికేది అతనే! ఈ పరిస్థితుల్లో కరణాలు ఎన్నుకోవలసి మార్గాలు రెండేవున్నాయి: ప్రభుత్వంనుండి అధికవేతనాలు సాధించుకొని, నీతివంతంగా, గౌరవంగా వుద్యోగం చేయడం; లేదా ఒక్క నమస్కారంపెట్టి ఆవుద్యోగానికి పోకుండడం మర్యాద. తమ భవిష్యత్తును, తమవుద్యోగాల భవిష్యత్తును తేల్చుకోవలసిన సమయం యిది. ఇది గ్రామోద్యోగులకు, ముఖ్యంగా కరణాలకు చావుబ్రతుకుల సమస్య!

కావలి బి. డి. ఓ. ఆఫీసులో చౌర్యం!

కావలి బి. డి. ఓ. ఆఫీసులో గుమాస్తాగావున్న గులాం రసూల్, అభివృద్ధి కార్యక్రమాల నిధులకు సంబంధించిన 7 చెక్కులలో బి. డి. ఓ. సంతకం ఫోర్జరీ చేసి కావలి స్టేట్ బ్యాంకి, సిండికేట్ బ్యాంకిలనుండి మొత్తం రూ 3701 చౌర్యం చేసినట్లు తెలుస్తున్నది.

రసూల్ ఆగస్టు 28వేది నెల్లూరువచ్చి, 29 తేది సెలవుకోరుతూ బి. డి. ఓ. కు టెలిగ్రాం యిచ్చాడట. 30 తేది కూడా రాకుండా, 31 తేది ఆఫీసుకు హాజరై, అటెండెన్సు రిజిస్టరులో సంతకం చేశాడట. బి. డి. ఓ. అతని సీటుమార్చి, చార్జి అప్పగించమన్నారట. దాంతో రసూల్ అంతు లేకుండా పోయాడు. అనుమానంతో అతని సీటు వెతికి చూస్తే, మూడు చెక్కు పుస్తకాలులేవు. దాంతో కావలి, బిట్రగుంట బ్యాంకులను బి. డి. ఓ. 'అలెర్టు' చేశారట-చెక్కులొస్తే అవర్ చేయవద్దని!

ఇట్లా వుండగా రసూల్ 2 తేది రూ 6935 ల చెక్కుతో బిట్రగుంట ఓవర్సీస్ బ్యాంకిలో ప్రత్యక్షమయ్యాడు. బ్యాంకివాళ్ళు చెక్కు స్వీకరించి, కావలి బి. డి. ఓ. కు ఫోను చేశారట. ఈ అవిటి గమనించిన రసూల్ బి. డి. ఓ. బిట్రగుంటకు వచ్చేలోగా, పరారైపోయాడు! బ్యాంకివాళ్ళు బి. డి. ఓ. కు ఫోను చేసి మాటాడుతుండగా, అతన్ని పోలీసులకు అప్పగించి వుండినా, లేక తాము నిర్బంధించి వుంచినా రసూల్ తప్పించుకొని పోయివుండేవాడు కాదు!

ఈ ప్రవ్యాపహారణ మూడు మాసాల వ్యవధిలో జరిగినట్లుంది. అంటే మూడు నెలలపాటు బి. డి. ఓ. గారు లెక్కలుచక్క కాని, చెక్కుపుస్తకాలు కాని చూడలేదన్నమాట! బి. డి. ఓ. ఎవరో కాదు, డి. రామిరెడ్డి ఏడ్చి రెడ్డి మునుపైన అధికారిగా పేరు. ఆయనే పరారు చిత్తగించారు!

రసూల్‌కు 15 సంవత్సరాల సర్వీసట. 36 యేళ్ళ వయస్సు. నల్గురు పిల్లలు. బాగుకు, పేకాట వ్యసనాలకు లోనై ఈ విధంగా తయారయ్యాడు అతను సస్పెండు చేయబడ్డాడట.

నేరాలు-శిక్షలు

1-10-76 తేది రాత్రి నార్తు రాజుపాలెంవాసి, శ్రీ గంగపట్నం దశరథ రామరెడ్డి ఇంట్లో జరిగిన 60 వేల రూపాయల చోరీకి సంబంధించి అప్పుడే అరెస్టు గావించబడి, పోలీసుకు నేరం వొప్పుకున్న బోయిళ్ళ రామిరెడ్డికి 18 మాసాల శిక్ష విధించబడింది.

, , ,

14-8-77 తేది తేది అల్లూరు సమీపం వల్లిపాలెంవాసి గున్నాథం వెంకటయ్యను పొలంలో చంపుటకు ప్రయత్నించారని నెలుగురిమీద మోపబడిన నేరంలో మేకల సుబ్బయ్య, మల్లె దేవసహాయంలకు ఆరేసిమాసాల శిక్ష; మేకల పెదలయ్యకు రూ. 500 లు జుల్మానా విధిస్తూ, మైనర్ అయిన మేకల తిరుపతయ్య, పూచీపై వదలివేయబడినాడు.

చంద్రభవన్‌లో స్త్రీపురుషుల ఆత్మహత్య!

నెల్లూరు చంద్రభవన్ డీలక్సు హోటల్‌లో స్త్రీ పురుషులిద్దరు ఎండ్రిన్ త్రాగి ఆత్మహత్య చేసుకున్నారు.

వాళ్ళు 2 తేది ఒంటిగంటకు వచ్చి రూం తీసుకున్నారు. 3 తేది వుదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం నాలుగు గోల్డ్‌స్పాట్ సీసాలు తెప్పించుకున్నారు. హోటల్ వాళ్లకు వారితో సంబంధం అంతవరకే! తలుపులు, కిటికీలు బిగించివున్నాయి, లైట్లు వెలుగుతున్నాయి, రూములోనివాళ్ళు బయటకు రాలేదు, రూములో అలికిడిలేదు. హోటల్‌వాళ్లకు 4 తేది సాయంత్రం అనుమానం వచ్చిందట; 5 తేది ప్రొద్దున పోలీసులకు రిపోర్టు చేశారు. పోలీసువచ్చి రూం తెరిస్తే ఇద్దరి శవాలు కుళ్ళిపోయిన స్థితిలో వుండినాయి.

ఆమెపేరు రాజేశ్వరి అని, అతనిపేరు సి.హెచ్. కామేశ్వరరావు-విజయవాడ అని వాళ్ళ పెట్టెలోని చీటీలవల్ల తెలిసిందట. వాళ్ళకు సంబంధించిన రూ 445 డబ్బు, రెండు చేతి గడియారాలు, గుడ్డలు వుండినాయట. బాత్‌రూంలో ఎండ్రిన్ డబ్బా దొరికిందట. దీనివల్ల, పోస్టు మార్టమ్‌లో దెబ్బలులేవని తేలినందువల్ల విషిద్దరు ఆత్మహత్య చేసుకున్నారని పోలీసు నిర్ధారణకు వచ్చింది.

వీళ్ళెవరు, ఎందుకు వచ్చారు, ఎందుకు చచ్చారు అనే వివరాలు తెలియడంలేదు.

గూడూరు పోస్టల్ డివిజన్

గూడూరుకు ప్రత్యేకంగా ఒక పోస్టల్ డివిజన్ మంజూరైంది. గూడూరు కేంద్రంగా వుండే ఈ డివిజన్‌లో గూడూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు తాలూకాలు చేరి వుంటాయి. ఈ డివిజన్‌లో 49 సబ్ ఆఫీసులు, 329 బ్రాంచి పోస్టాఫీసులు వున్నాయి. ఈ సంవత్సరంలో నూరు మైనర్ పోస్టాఫీసులు ప్రారంభించబోతు న్నామని పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ బి. వెంకటరామన్ చెప్పారు.

సంఖ్య పెరగడంకాదు, సర్వీసు పెరగడం అవసరం. పోస్టల్‌శాఖలో అది జరుగుతున్నారా అని ఈ విమర్శకుని ధర్మసందేహం!

నెల్లూరుజిల్లాలో ప్రస్తుతం రెండు పోస్టల్ డివిజన్లు (నెల్లూరు, కావలి) వున్నాయి; గూడూరు మూడవది.

సారాపు సొమ్ము రెండు కోట్లు!

జిల్లాలో ఇప్పటివరకు పాటజరిగిన 532 సారాయి అంగళ్ళమీద ప్రభుత్వాదాయం 2 కోట్ల 23 లక్షల రూపాయలట. గతసంవత్సరంకంటే 35 లక్షలు ఎక్కువన్నమాట! ఇంకా పదకొండు అంగళ్ళపాట జరగవలసివుంది.

474 కల్లు దుకాణాల్లో 171 గీతపని వారి సహకార సంఘాలకు కేటాయించారట. వీటివల్ల 9 లక్షల 43 వేలు ఆదాయం.

ఏమైనా ఇది సారాపుసొమ్ము. ఈ సారాపు పునాదులమీద నిర్మింపబడే మన అభివృద్ధి భవనం నిలుస్తుందా?

జర్నలిస్టులకు సాయం

ఆగస్టు 15 తేది గవర్నరు కార్యక్రమానికిపోతూ వ్యాన్ ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టులకు కలెక్టరు అర్జునరావు ప్రభుత్వం నుండి సాయం సాధించి యిచ్చారు. ఒకరికి వెయ్యి, ఇద్దరికి ఐదేసి వందలు, వ్యాన్ క్లీనరుకు రూ 500 లు యిచ్చారు. గాయపడిన జర్నలిస్టులకు సాయపడిన ప్రభుత్వానికి ధన్యవాదాలు.

జర్నలిస్టులను తీసుకపోయే వాహనాలు సరైనస్థితిలో వుండడం, అవసరంలేని జర్నలిస్టులు ప్రయాణించకుండడం అవసరం.

హత్య

పొగతోటకు ఎదురుగా, రైలుకట్టకు తూర్పు నాగిరెడ్డి దిబ్బమీద కాపురముంటున్న జమ్ముల ప్రభాకరరావు వరఫ్ ప్రభువులు (35) 7 తేది రాత్రి అతని ఇంటిముందే కర్రలు, కమ్ములతో కొట్టి చంపబడ్డారు. ఈ హత్యకు దారితీసిన కారణాలు గూర్చి అప్పుడు దర్యాప్తు ప్రారంభించబడలేదు. మరురోజు వుదయం ఆతని మృతదేహంపై రిపోర్టు చేసిందట.

ఈ ప్రభువులు రౌడీ అని, స్త్రీ సంబంధమైన అసూయాద్వేషాలతో ఈ హత్య జరిగిందని, ముగ్గురు వ్యక్తులు హత్యకేసు పెట్టు సాక్ష్యమున్నదని తెలుస్తున్నది. ఆ ముగ్గురు పరారీలో వున్నారట. సెంట్రల్ క్రైంస్టేషన్ దర్యాప్తు సాగిస్తున్నది.

కసుమూరు దర్గా

జిల్లాలో ప్రసిద్ధమైన ముస్లిం పుణ్యక్షేత్రం ఇది. ముస్లిములేకాదు, హిందువులూ ఈ దర్గాను ఆరాధిస్తారు. జిల్లాలోని హిందువులలో మస్తానయ్యలు, మస్తానమ్మల పేర్లు ఎక్కువ. కసుమూరు మస్తానయ్య మొక్కుబడితో కలిగే సంతానానికి ఆయనపేరు పెట్టుకోవడం ఆచారం. అంత మహత్తు కలిగిన క్షేత్రం కాబట్టి, ప్రతిదినం యాత్రికుల రాకపోకలు, అక్కడచేసుకుండే మొక్కుబడులు చెల్లించేవారి సంఖ్య ఎక్కువగానే వుంటుంది. ఉరుసు సమయంలో ఆర్. టి. సి బస్సులు స్పెషల్ ట్రిప్పులకే లక్షరూపాయలపైన రూపాయలకు పైగా వస్తున్నదంటే, భక్తుల రద్దీ ఎంత ఎక్కువో వూహించుకోవచ్చు. అటువంటి దర్గా ఆదాయం ఎంత వుండాలో కూడా వూహించుకోవచ్చు. కాని లెక్కల్లో ఆ ఆదాయం కనపడుతున్నదో లేదో మనకు తెలియదు.

అక్కడ చెప్పవలసింది దాన్నిగూర్చి కాదు. దర్గావద్ద మొక్కుబడులకు వచ్చే యువతులను రౌడీలు హింసించడం ఎక్కువగా వున్నదని ఒకరు వ్రాస్తున్నారు. పోలీసు దీన్ని కఠినంగా అరికట్టాలి స్త్రీల రక్షణ చేయాల్సి!

బాబు ఎలక్ట్రానిక్స్

27 తేది ఎనిమిదవ వార్షికోత్సవాన్ని జరుపుకొని, కొత్తగా వచ్చిన టెలిరాడ్-టెలివిజన్ ఏజన్సీకి శ్రీ ఆనం రామనారాయణరెడ్డిగారిచేత ప్రారంభోత్సవం జరిపించుకున్నదట బాబు ఎలక్ట్రానిక్స్ వ్యాపారాభివృద్ధికి మా సంతోషం.

నెల్లూరు బజారు

మొలగొలకులు పుట్టి 1 రూ.	1050-00
2508	880-00
దొంగసంబర్లు	840-00

*

జమీన్‌రైతు చందా

సంవత్సరంచందా	రు. 25-00
6 మాసములకు	రు 13-00
విడిప్రతి	రు. 00-50

డాక్టర్ పి. శ్రీనివాసులు రెడ్డి
ఎం. డి. (Ped)
చిల్డ్రన్ స్పెషలిస్ట్ : నెల్లూరు

★ నా నివాసం స్టోన్‌హౌస్‌పేట పిల్లలాస్పత్రి క్వార్టర్స్ నుంచి రామమూర్తినగర్‌లో, ల్యాండ్ మార్ట్‌గేజి బ్యాంకుకు పడమటి వైపు వీధిలోని మా స్వగృహానికి మారింది


★ శంకరాగ్రహారం (శ్రీనివాసమహల్ వెనుకవీధి) లోని క్లినిక్ యథాప్రకారం సాగుతుంది.

క్లినిక్ : ఫోన్ నెం. 488

సంప్రదించు వేళలు : ఉదయం 9 గం. నుండి 1 గం. వరకు
సాయంత్రం 6-30 గం. నుండి 8-30 గం. వరకు

రామమూర్తినగర్‌లోని స్వగృహం : ఫోన్ నెం 1488

సంప్రదించు వేళలు : ఉదయం 7 గం. నుండి 8 గం. వరకు
సాయంత్రం 4 గం. నుండి 5 గం. వరకు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన
ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్లు
ఇడ్లీ ప్లేట్లుకు


—అసలైన విడిభాగములకు, రిపేర్లకు—
బాబు ఎలక్ట్రానిక్స్
PHONE : 1212
కాపువీధి - నెల్లూరు

గ్రంథావలోకనం



కవి-కవిత

[రసిక (డాక్టర్ గుర్రం జాషువా) ఖరీదు: ఐదురూపాయలు విశాలాంధ్ర బుక్‌హౌస్, తిరుపతి]

'రాజ మురళించె ఓజాక రాలిపోయి
కరియు మరణి చెట్టాకార గగనమెక్కె
రాజ తీరంచె రాతి బ్రగ్రహములందు
సుకవి తీరించె ప్రజలనాటకల్యయండు.'

అన్నాగుర్రవయంగరచి 'పీయూష' కి. శే. గుజ్జు శాస్త్రి.

'అందకపోర్తి అందమున్నవరకు
రాశిమున్నవరకు ఓజోర్తి
పాపియూపకోర్తి వర్ధిల్లువరకు
దుర్మలున్నవాణి సుకవి కీర్తి'

అంటున్నారు అభినవకవి డాక్టరు గుర్రం జాషువాగారి పురోపన్యాస.

ఇలా కవులచేత కీర్తించబడిన కవిరాజు నాయకుడూకాడు; మత ప్రబోధకుడూకాదు; సంఘ సంస్కర్త అవుతాడా? సిద్ధాంతకుడా వుంటాడా? అన్ని కాకుండానే అన్నీ అవుతాడు. ఏకు రంగుల్ని కడువుగా దాచుకొని విశ్వవర్ణాల్ని పైకి చిమ్మగం ఇంద్రధనుస్సులా తివాచీ కవి. కవిని నిందిస్తూ కవిని పంస్తుతిస్తూ చెదురుమదురుగా కవితలల్లిన కవులు తెలుగులో ఎందరెందరున్నారు– కవిని కవిత్వాన్ని అనుక్షణిస్తూ ఏమగంగా సరళంగా సుందరంగా కవిత చెప్పిన వాళ్ళలో– వ్యాఖ్యానించి తెలుగువాళ్ళలో – రసిక్‌గారు వ్యక్తిత్వస్థానం సంపాదించుకున్నారు.

కవిత్వంలో రసిక్ ఆరుద్రగారికి ఏకలవ్య శిష్యుడు. ఈ మాట ఆరుద్రగారు చెప్పిందే– ఆమధ్య రసిక్ ఏకలవ్య శిష్యాంశతో కూనలమ్మ పదాలురాసి ఆరుద్రగారికి అంకితంచేసి తమ గురుభక్తిని చాటుకున్నారు. అదుగో కవిత్వంలో ఆరుద్రగారిది ద్రోణాచార్యుల స్థానం అనడానికి ఎవరికీ ఏ అభ్యంతరం ఉండకూడదు. ఆంధ్ర దేశపు కవితా విపుల్లో అయినకున్న అసంఖ్యాకులైన శిష్యులు కవిత్వపు ఒళ్ళు ధరించి, రమణీయమైన కవితా నారీదాల్ని నందిస్తున్నాడు.

'రసిక్' కవితాలతాంగి ఇవాళ ఎందుకిర్తిగా గవాక్షంగుడా తలతిల్లుకగా దర్శనమిచ్చి, మనం ఆశ్చర్యంనుండి తేరుకొనేలోగా అదృశ్యమౌతుంది. అగపడ్డ ప్రతిసారి 'అవురా!' అనిపించి మురిపించుతుంది. ఈ కవితలో చర్చించవడగిన కావాలన్నాయని ఆరుద్రగారు, అవసరమైన సిపారసు చేశారు. భావికవి ప్రతికవితలో ప్రతిలంగా కనిపిస్తుందని నారాయణరెడ్డిగారు స్వదృమైన నిర్ధారణ ఇచ్చారు. అవసరమైన అవసరాలలాంటి, స్వదృమైన పొగడ్తలాంటి కవిత్వం ఈ పుస్తకంలో మనల్ని ఆనందపరుస్తుంది.

'కవికవిత' అనే ఈ దిన్ని పుస్తకంలో (45 + 12 పేజీలు) రసిక్‌గారు కొన్ని ప్రాచీన అధునిక పాహితి సిద్ధాంతాలను కవితారూపంలో ఇచ్చారు. మచ్చుకు "రవి గానగతో కవిగాందున్ కదా!" అనేది ఆర్యోక్తిని చక్కగా

లోకపాక్షయనుడు శ్లోకంబడుచున్న
రవిగూడ కానరానివెనో?
సూక్ష్మదృక్కులైన సుకవులకగుపించు
కవికగోచరమ్ము కలదెయుగిన?

అంటాయి. అలాంటి శక్తివంతంగా "ఎక్కుడేని కవుల తక్కువములు" అని "పుట్టనట్టుత కావ్యమ్మె పుష్టిగురుగు" అని, 'కవులమన్నకొలకంటిచి' అని, సత్యనిరూపణం నవ్యతరంగా చేస్తారు.

నూటపిందర రెండు సంఖ్యగల అటువంటి శీర్షికల పర్యంతం వచించుకమై, మాట నియమంచేని శతకరంగా ఈ సిరీస్‌లో ఒకటో రసిక్‌గారు ఒక రమణీకారం చేశారు. రెండుపాదాలు శీర్షికగా, మరో రెండుపాదాలు ఒకటెలది రాసి వదిలిపెట్టి దానికి 'శేషవెంది' అని పేరు పెట్టారు. ఆమధ్య సినారెగారుకూడా కందం లోని పాదాలను తారుమారుచేసి (1,3,2, 4 చదివారను) 'మాకందం' అన్నపేరుతో ఒకదాన్ని ఇండించారు. విజ్ఞుల సాహితీలోకం ఎలా గ్రహించగలుగుతుందో వేచి చూడాల్సిందే!

హెచ్చిగారు వేసిన ముఖచిత్రం కావస్పోరకంగావుంది. పండిత వాక్యంలో ప్రవరించి, కవితాశిల్పంకథన వైవుణి పుష్కలంగావున్న శ్రీ రసిక్‌కలం నుండి ఒకదీర్ఘకవిత కథాకావ్యం ఆశించడం అత్యాశకాబోదు. మంచి కవిత్వం చదవాలని మనసుపడే కవితా ప్రియులంతా చదవవలసిన గ్రంథం–"కవి-కవిత".

—నాగభైరవ.

★

జనవాణి

(శివ సేకరణ)

ఏ కరణాకి ఎంత, సరిదార్ఢ్యంలో ఎన్ని దివ లంకెలు ఉన్నాయో తెలుసుకోవాలన్నా, ఏ ఉద్యోగి ఎంత జీతం తీసుకుంటున్నాడో తెలుసుకోవాలన్నా, ఏ ఉద్యోగి ఎంత లంచ

తగ్గింపుధరతో

ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్లు



వాటి స్పేర్ పార్టులు దొరకును.

విజయా స్టోర్సు

ఫోన్ : 190

చిన్నబజారు - నెల్లూరు

టెండరు నోటీసు

శ్రీరామ మందిరం

మొగలిచెర్ల గ్రామం - నెల్లూరు తాలూకా హైదరాబాదు ఎండోమెంటులో కమీషనర్ L Dis. No. M 3/ 31095/77 Dated 12-8-77 ఉత్తరువు ప్రకారం ఈ క్రింద నమూనాపరచి యున్న పనులను చేయుటకు టెండర్లు పిలవడమైనది. ప్లానులు యెస్టిమేట్లు ప్రస్తుతపు చీఫ్ మేనేజర్ వారి ఆఫీసులో మొగలిచెర్ల గ్రామములో చూడవచ్చును. పని పూర్తి చేయవలసిన గడువు 1-1-78 టెండరు దాఖలు చివరి తేది 1-10-77 ఉదయం 8 గంటలకు.

1) దేవాలయ నిర్మాణము యెస్టిమేటు మొత్తం రు 10,000-00, చెల్లించవలసిన డిపాజిటు రు 500-00.

2) కళ్యాణమండప నిర్మాణము- ఎస్టిమేటు మొత్తం రు 17,000-00, చెల్లించవలసిన డిపాజిటు రు 700-00.

ఆల్తూరు ఆదిశేషారెడ్డి,
చైర్మెన్ ట్రస్టుబోర్డు.

—వేలం ప్రకటన—

నెల్లూరు డి. ము. కోర్టులో

E. P. No. 280/1975

O. S. No. 601/1973

పి. వి. సుబ్బమ్మ —వాది

Vs

1. శీగం మల్లమ్మ వగైరా —ప్రతివాదులు

ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని పై కోర్టు వారి యెదుట తే 19-9-77 దిన బహిరంగముగా వేలం వేయబడును.

— షెడ్యూలు —

నెల్లూరు రి. డి. యిలాకా, నెల్లూరు సబ్ రి. లో చేరిన నెల్లూరు టవును నెం 17 రు వార్డు యడ్లగారివీధిలో ప్రతివాదుల స్వాధీన అనుభవములో డోర్ నెం 73, 74 గల మిద్దెలున్న ఖాళీ స్థలం వగయిరాకు హద్దులు- [తూ] వెల్లంకొండ వరదాచార్యులుగారి ఖాళీస్థలం [ప] వీధి. [ద] రాజమొదలియార్ గారి స్థలం వెలుపల యీ మిద్దె యిండ్లగోడ [ఉ] రాజమొదలియార్‌గారి స్థలం వెలుపలి యీ మిద్దె యిండ్ల గోడ యీ హద్దులలోని రెండు మిద్దెయిండ్లు చేర్చి కట్టుబడి క్రింద పైన చేర్చి 19 అంకణములు అనగా 127.091 చ. మీటర్లున్నూ, ఖాళీస్థలము 3 అంకణములు అనగా 20.067 చదరపు మీటర్లున్నూ పదరు యిండ్లకు సంబంధించిన తలుపులు, ద్వారబంధనములు కిటికీలు, దూలములు అడుగుస్థలం పైకప్పు సామానులున్నూ యీ వర్దే లీలున్నూ ఎలక్ట్రిక్ ఫిట్టింగులున్నూ హెచ్. పి. సి. మీటరు, మీటరు డిపాజిట్టున్నూ, మునిసిపల్ కొళాయిన్నీ- మునిసిపల్ పన్ను బాకీ రూ 187-72 లకు లోబడి-

వాది క్రయం : రూ 8100-00

అమీనా క్రయం : రూ 25,000-00

—అల్లాడి సుబ్రహ్మణ్యం,
వాది అడ్వొకేటు.

జనతాలోచేరేవాళ్లు...

(మొదటిపేజీ తరువాయి)

వున్నాడు. అందుకనే కాంగ్రెసు అధ్యక్షుడుగా ముఖ్యమంత్రితో ఆవగాహన కుదుర్చుకోవడంతో నారపరెడ్డి మంత్రి కావడం ఖాయం అయింది. అదే సిద్ధాంతంలో మరి మునెయ్యకూడా మంత్రి కావల్సిందే కాని ప్రస్తుతానికి వద్దనుకుంటున్నారు.

యువకుడు మాణిక్యరావ్ మంత్రిత్వంలో ఆశ్చర్యమే అక్కరలేదు. రాష్ట్రాన్ని అట్టుడికించేట్లు చేసి తెలంగాణా వేర్పాటు ఉద్యమంలో డాక్టర్ చెన్నారెడ్డికి ప్రైవేటు సెక్రెటరీగా వ్యవహరించారు. పి. వి. మంత్రివర్గంలో మంత్రిగా చేరాక సమైక్యవాది అయారు. పరిపెంగళరావు ఆయనను ఎప్పుడో మంత్రిగా తీసుకొని ఉండాల్సింది. క్యాబినెట్ మంత్రులుగా నియామకము ఎవరికి యీ పదవులు ఎప్పుడో వచ్చివుండాలి

సహాయమంత్రులుగా నియామకమయిన మస్తాన్ లక్ష్మీనారాయణ యాదవ్ వల్లా వెంకట్రావు. వలిగి రామిరెడ్డి ఇందా బ్రహ్మానందరెడ్డి శిష్యులే. ఇవాళ కాల పొరపాటుబడిన బ్రహ్మానందరెడ్డి తనే అష్టా వర్గమయినరికి నలుగురికి మంత్రి పదవులు వచ్చేట్లు చేయగలిగాడు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం తర్వాత సమైక్య రాష్ట్రం ధ్యాంపియన్‌గా పార్లమెంటుకు పోటీచేసిన శ్రైవర్యాలి లక్ష్మీనారాయణయాదవ్. వేర్పాటు వాదులపై కాంగ్రెసుకు అభ్యర్థులు దొరకని మేదుర్దశ వైన రోజులవి. యాదవకులం నుండి వచ్చిన లక్ష్మీనారాయణ్ తప్పువున్నుకొని పోటీనుండి పారిపోతాడు అనే ప్రచారంకూడా వుండేది. ఓట్లు లెక్కపెట్టేసరికి. గెలిచిన అభ్యర్థి డాలాతక్కువ ఓట్లు మెజారిటీతో గెలిచాడు. బంగారంవంటి యువకుడు- నల్లగొండజిల్లానుంచి— స్టేట్ మంత్రిగా రాణించగలడనే ఆశిద్దాం.

కోనసీమలో కాంగ్రెసుకు బలం కల్పించగలిగాడు వల్లా వెంకట్రావు. వలిగి రామిరెడ్డి టీఫ్ ప్ బ్రహ్మానందరెడ్డితో ఆందోళన రోజుల్లో ధైర్యంగా నిలబడినవాడు. వేర్పాటువాదులనుకాదని నిలబడటానికి ఆ రోజుల్లో ఎవరికయినా, తెలంగాణా జీయుడకయినా చాలాదమ్ములుండాలి. అందుచేత సమైక్యరాష్ట్ర ముఖ్యమంత్రిగా వెంగళరావు రామిరెడ్డికి పరిపాలనా వ్యవహారాలలో శిక్షణకు మంచి అవకాశం కల్పించారు. సంతోషించవల్సిన విషయం.

పాతకథలు తవ్వనక్కరలేకుండా వెంగళరావు అల్పమయినా మంచి అభ్యర్థులనే ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రిలో మంచి లక్షణమేమంటే, మంత్రుల నియామకం. వారివారి శాఖల విభజన త్వరగా జరిపించేస్వభావం జనతాపార్టీవారు కోరుతున్నట్లు రాష్ట్రపతిపాలనవస్తే, పి. వి. మంత్రిమండలి మంత్రులవలె ఏకదిన్‌ల సుల్తానులు కాకూడదు.

మంత్రుల శాఖావిభజనలలో పాతవారిలో 'కొందరికి కోపతాపాలు కలిగాయని కొందరు కావ్యశైలిని కట్టుకథలు ప్రచారంచేస్తున్నారు. కొందరు ఆశ్చర్యపడవచ్చును దానివలన వారికి మనోవ్యథ కలుగవచ్చు. కాలం ఆ గాయాన్ని మాన్పవచ్చు. నేను మంత్రిని కావాలని కోరుకోవచ్చుగాని ఫలానా శాఖకే మంత్రి కావాలంటే సాధ్యమా?

రాష్ట్రకాంగ్రెసు అభ్యర్థి నిర్ణయంకూడా ఉచితంగానే వుంది. సంజీవయ్యకు సన్నిహితుడయిన రహంతుల్లాపై రాబోయే ఎన్నికల వ్యూహరచనలో పెద్ద భారం ఉంది. ముఖ్యమంత్రి ఆయనకు ఇచ్చే అనుదరవర్గంపై ఉంటుంది. మరి మున ఇయ్య అనుభవాన్నికూడా ముఖ్యమంత్రి ఎలాగ వినియోగించుకుంటారో చూడాలి. వ్యక్తుల శక్తిసామర్థ్యాన్ని తెలిసి పనులు అప్పచెప్పగలిగిన ముఖ్యమంత్రి యీసారి మునెయ్యను, రామచంద్రారెడ్డిని వదలి పెడతారనుకోవడం పొరపాటే కాగలదు- వచ్చేవారానికి రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గం స్వరూపంకూడా తెలుస్తుంది.

మంత్రివర్గ విస్తరణమాత్రం రాష్ట్రంలో కాంగ్రెసును బలపరచడానికి అనుకూలంగా ఉంది. రాష్ట్ర కాంగ్రెసు పునర్వ్యవస్థీకరణ కూడా దానికి దోహదంగానే ఉంది.

దీని ఫలితంగా ఇంకొకవారంరోజుల్లో జనతాపార్టీ మెరుగవున్నవారు కూడా బయట పడతారు అప్పుడు తెలుస్తుంది జనతాపార్టీ ఆశపాశాలు. ఇంతవరకూ జనతాపార్టీ రాష్ట్రనాయకత్వమే సృష్టించకాలేదాయె ★

మంత్రులు—వినతులు

(2వ పేజీ తరువాయి)

పొట్టెంపాడు—పేరు కేమొచ్చెగానీ, ఊరు బాగుంటుంది; పైగా నెల్లూరు తాలూకాలోని ధనికగ్రామాల్లో ఒకటి. అయినా ఇంతకాలం శాపగ్రస్తంగా ఉండిపోయింది. వానాకాలంలో చూడాలి ఆ గ్రామస్తులుపడే అవస్థ! నక్కలవాగు పొంగి పొట్టెంపాడులోకి దూకుతుంది; అంతటితో ఒకదీవి ద్వీపంగా మారిపోతుంది; రాకపోకలు బందయిపోతాయి! పోయిన సంవత్సరం వెల్లువల్లో పొట్టెంపాడు దాదాపు 15 రోజులు బయటిప్రపంచంతో సంబంధంలేకుండా గడిపింది.

అంతటి విపత్తు కలిగిందికాబట్టే దాన్ని శాశ్వతంగా నివారించేందుకు గ్రామస్థులు పూనుకొన్నారు. నక్కలవాగుమీద, 2 లక్షల (రెండు లక్షలే) ఖర్చుతో ఒకబ్రిడ్జి కట్టడానికి ప్రభుత్వం మంజూరుచేసింది. ఫిబ్రవరిలో శంకుస్థాపన— పి. డబ్ల్యు. డి. ఎస్ ఇ శ్రీ కె. వి. రామమోహనరావు చేశారు; ఏప్రెల్‌లో పని ప్రారంభించి, నాలుగంటే నాలుగే నెలల్లో పూర్తిచేసి, మొన్న 29 తేది మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు అధ్యక్షతన సభ జ.పి. స్పీకరు శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారి చేతులను ప్రారంభింపజేశారు.

సభలో శ్రీ పేనకూరు గోపాలకృష్ణారెడ్డి, శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి తదితరులు ప్రసంగించారు; శ్రీ మోపూరు రఘునాథరెడ్డి స్వాగతించారు. సర్పంచ్ శ్రీ దామవరం శ్రీనివాసులురెడ్డి తమ తండ్రి రంగారెడ్డిగారిపేర రక్షిత మంచినీటి పథకానికి రు 10,000 లు విరాళం ప్రకటించాడు.

ఎస్. ఇ. శ్రీ రామమోహనరావు- కృష్ణా, గోదావరి జిల్లాల్లో మాదిర్నే మన పెన్న డెల్టాలోకూడా డ్రెయినేజి డెవెలప్మెంటుస్కీమును అమలుజరపవలసిందిగా కోరారు. మంత్రి కృష్ణమూర్తినాయుడు రైతులు డ్రెయినేజిసెస్సు కట్టడానికి ఒప్పుకుంటే ఆ పథకాన్ని వెంటనే అమలుజరుపగలమన్నారు.

కరెంటు మంత్రి శ్రీ టి. రాజారాం 31 తేది రెండు సహకార సంయుక్త వ్యవసాయ సంఘాలను ప్రారంభించి వెళ్ళారు. ఇందుకూరుపేట సమితి-ఈదూరులో 124 ఎకరాల భూవసతిమితుల మిగులుభూములతో ఏర్పడిన సంఘం ఒకటి. అందులో తొమ్మిది ఫిల్టర్‌పాయింట్లు వేయించారు, తొమ్మిది ఆయిలింజన్లు సరఫరా చేశారు; మొత్తం 59 వేలు ఖర్చయిందట.

మంత్రిగారు జిల్లా అధికారుల ఈ కృషిని ప్రశంసించారు; దీన్ని సహకారయోగం చేసుకొని బాగుపడండని ఆ హరిజన గిరిజనాది సభ్యులకు సలహా యిచ్చారు.

157 మందికి గుడిసెలు వేసుకోడానికి గాను తలా రూ 100లు మంత్రి పంచిపెట్టారు.

రాజారాంగారు ప్రారంభించిన రెండవ సహకార సంయుక్త వ్యవసాయసంఘం కూడా ఇందుకూరుపేట సమితిలోనిదే- దేవులపాడుపల్లెకు చెందింది. 50 ఎకరాల మిగులు భూములలో ఏర్పడిన సంఘం ఇది. 67 వేల రూపాయలు ఖర్చుచేసి ఏడు ఫిల్టర్‌పాయింట్లు-ఆయిలింజన్లతో సహా- వేయించారు.

మనమంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి సభను అధ్యక్షించారు. జిల్లా కలెక్టరు శ్రీ సి. అర్జునరావు స్వాగతిస్తూ, కొన్ని అంకెలిచ్చారు: జిల్లాలో ఇప్పటికి 520 సహకార సంయుక్త వ్యవసాయసంఘాలు స్థాపింపబడ్డాయట. బలహీనవర్గాలకు 59 వేల ఎకరాలు పంపకం చేశారట. ఆ భూముల అభివృద్ధికైతేనేమి, నీటి పారుదల సౌకర్యాలు కల్పించడానికైతేనేమి 2 కోట్లా 20 లక్షలు ఖర్చుచేశారట. ఇంగాక, ఎద్దులు, గొర్రెలు వగైరాలు కొనుక్కోడానికి సంఘసభ్యులకు 50 లక్షల రూపాయలు యిచ్చామన్నారు. అవన్నీగాక, షెడ్యూల్డుకులాలు, తెగలవారికి ఇళ్ళు కట్టడానికిగాను ఇంకొక 50 లక్షలు ఖర్చుచేశారట.

ఈ లెక్కపక్కలన్నీ వినిన తర్వాతలు మంత్రి రాజారాం, ఈ లాభాలన్నీపొందిన బలహీనవర్గాలవారు కష్టించి పనిచెయ్యాలని ఉద్బోధించారు. మరి వారిచెవికెక్కుతుందా?

సభలో శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డికూడా ఉపన్యసించారు.

తర్వాత కోడూరులో స.సం.వ్య సంఘ సభ్యులకు మంత్రిగారు ఇళ్లస్థలాల పట్టాలు, భూపట్టాలు యిచ్చారు.

చేనేత మంత్రి శ్రీ కె. వి. శేషయ్య 31 తేది వాకాడువెళ్ళి, సంస్థను చూచి వచ్చారు. అక్కడ జరిగిన సభను ఎం.పి. శ్రీ ఎన్. జనార్దనరెడ్డి స్వాగతిస్తూ, ఉపాధికల్పనాయుతమైన విద్యకు ఒక ప్రణాళికను 1970లో తయారుచేసి, ఫోర్డ్ ఫౌండేషన్ ఆర్థికసహాయంతో ఆ పను అరపవలసిందిగా ప్రభుత్వానికి యిస్తే ఇంతదాకా ఒకింత చేరని అన్నారు.

వాకాడులోని సంస్థల్లో నూతన విద్యావిధానాలమీద ప్రయోగాలు జరగాలని మంత్రి శేషయ్య అన్నారు. విద్యార్థులు చదువుకుంటూనే, మరొకప్రక్క వృత్తివిద్య నేర్చుకోవాలని; తద్వారా స్వయం వుపాధికి పాటుపడేసుకోవాలని అన్నారు. కులమతరహిత సమాజాన్ని ఈ సంస్థలు రూపొందించగలవని ఆయన అన్నారు. నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, జనార్దనరెడ్డి గార్ల కృషిని శ్లాఘించారు. వాకాడులో ఒక మినీ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పరిస్తే విద్యార్థులు చదువు పూర్తి చేసుకుంటూనే, చిన్న చిన్న పరిశ్రమలు స్థాపించుకోగలరని మంత్రి సూచించారు. గాంధీ జయంతినాడు వాకాడు విద్యాసంస్థలకు కొన్ని చేతిమగ్గాలు, కుట్టుమిషన్లు ఉచితంగా యివ్వగలమన్నారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. రామగోపాలరెడ్డికూడా ఉపన్యసించారు. ★

పంచాంగం

చాతుర్గ్రహకూటమి

77 సెప్టెంబరు 11, 12, 13 తేదీలలో సింహరాశిన రవి, చంద్ర, బుధ, శని, చాతుర్గ్రహకూటం.

ఉత్తరకార్తె


సెప్టెంబరు 13 తేదిరాత్రి గం. 7-13 నిమిషాలకు ఉత్తరకార్తెప్రవేశం.

సెప్టెంబరుతిథులు

10 శని ద్వాదశి ప. 2-13 గం.వ.
11 ఆది త్రయోదశి ప. 3-14 ,,
12 సోమ చతుర్దశి ప. 3-05 ,,
13 మంగళ
అమావాస్య ప. 2-48 ,,
14 బుధ భాద్రపద
శుద్ధ పాడ్యమి ప. 1-58 ,,
15 గురు విదియ ప. 12-44 ,,
16 శుక్ర తదియ ప. 11-41 ,,

77 సెప్టెంబరు 15, 16 తేదీలలో మంచి శుభ ముహూర్తాలు.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి. ★



శ్రద్ధాంజలి

గ్రామాభ్యుదయ కారకుడు, దైవభక్తిపరాయణుడు, మంచికి మారుపేరు, పేదలపాలిటి పెన్నిధి అయిన

ఒడూరు లోకనాథరెడ్డి

(ఆలేటిపాడు)

తే 2—9—77 దీ స్కూటరు ప్రమాదములో బంధు, మిత్ర, అభిమానకోటిని విషాదములోముంచి పరలోకము చేరిరి. వారి పవిత్ర స్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి ఆత్మకు శాంతిని ప్రసాదించాలని సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నాము.

ఇట్లు,
ఆలేటిపాడు గ్రామస్థులు.

అగ్రతారలకు తీసిపోని అడవిజంతువులు!



'అడవిరాణి' లో మృగాలతో నాయికానాయకులు

నటిస్తున్న గాలిపిల్ల సైతంకు పెట్టుకు రాజకూ, ఒకవైపు ఎక్కలు ఎక్కలు పారి పోషిగం ఇంకొంచుటాకూడా, రకరకాల గాంతెమ్ము గోళ్ళలతో నిర్మాతలను జానా హైరానపెడుతూ, ఆరంభించిన పిక్చర్ "ఎట్లాగైనా ముగిస్తే చాలురా" అంటూ నిర్మాతలం వేయి దేవుళ్ళకు మొక్కు తున్న స్థితి ఒకవైపు-

వేళకు యింత "తిండి" పడేస్తే, అరవైనాలుగు గంటలు ఆడిస్తూ, పాడిస్తూ ఏవేళకావాలంటే ఆవేళకు సెట్టా సైతంకు పెట్టుకు పోతున్నతూ, చాలా మంది నటీనటులకన్నా ఉత్సాహంగా నటిస్తూ, నిర్మాతలకు ఏడికూడింతా కలిగించని అడవిజంతువులు మరోవైపు-

ఈస్థితిలో ఏనిర్మాతయినా యీ అడవి జంతువుల చిత్రాల నిర్మాణానికే పూను కొనటం సహజం. అందువల్లనే యీమధ్య కాలంలో జంతువుల చిత్రాలే ఎక్కువగా నయినా ఎక్కువగా రావటానికి కారణం యిదే!

పాండిత్యం, సౌకర్యంమాట అటువుంచి, కలెక్షన్ల విషయంకూడా పరిశీలిస్తే, ఇవి ఇతర చిత్రాల కలెక్షన్లకు ఏమాత్రం తీసిపోవని నిరూపిస్తున్నాయి.

నోరులేని యీ మూగజీవుల అద్భుత దర్శకుల కామమాటున రహస్యం ఏమిటి?- అన్న ప్రశ్నకు జవాబు చిన్నదే. ఏ జంతువయినా దర్శకుని శిక్షణ యిస్తే, ఎట్లా చెపితే అట్లా నడుస్తుంది. "నోము" చిత్రంలో పాము చేసిన అద్భుత దర్శ లన్నీ నిజమైనవే! "పక్షిపదును" చిత్రంలో గోమాత లక్ష్మీ డాన్స్ చేయటం మొదలు రైలు ఆపటం వరకు చేసిన విన్యాసాలు వాస్తవాలే. అలనాటి 'కొండవీటిదొంగ'లో కుక్క, గుర్రం- యీ రెండు జంతువులతోనే కథంతా నడుస్తుంది. ఈ జంతువులపట్ల ఎంత శ్రద్ధవహిస్తే, అవి అంత దర్శకుని పనితనాన్ని చూపిసాయి. ప్రతిరోజూ వీటిని శుభ్రంగా స్నానం చేయించటం, ఉదయమూ సాయంకాలమూకూడా డాక్టర్ల

మా ప్రత్యేక విలేఖరి

వద్ద పరీక్ష చేయించటం, దర్శకుని ఆహారం యివ్వటంతోపాటు-వాటి మానసిక నైజం ముందుగా 'స్టడీ'చేసి, వాటి అభిరుచులకు అనుగుణంగా వాటి జీవితవిధానాలను రూపొందిస్తే, అవి బాక్సాఫీసుకు నిజమైన 'తారలు' అవుతాయి.

రాబోయే అడవి జంతువుల చిత్రాలలో ముఖ్యమైనది- జయశ్రీచిత్రవారి "అడవి రాణి", ఈ చిత్రంలో దాదాపు అన్ని రకాల అడవిజంతువులు వున్నాయి. కథ చాలావరకు అడవిలో నడుస్తుంది గనుకనే యీ జంతువులన్నీ నటించటానికి ఎన్నెన్నో అవకాశాలు కలిగాయి. ముఖ్యంగా, ఏనుగులు, సింహాలు, పులులు, పాము, గుర్రం- యీ చిత్రంలో ప్రతిఫ్రేములో కనుపించి ప్రేక్షకులను వినోదసీమల్లో తేలియాడింపాయి. ఈ జంతువులే కాదు, తెలుగువారి అభిమానతార శ్రీమతి కె. ఆర్. విజయ సన్నగా, నాజూకుగా ఎదిగిన లతలా అందంగా కనుపించిన చిత్రం యిది. ముఖ్యపాత్ర "అడవిరాణి" గా నటించిన శ్రీమతి విజయ మరోసారి అనన్యసామాన్య అందాలరాణిగా దర్శన మిస్తున్నది.

అగ్రతారలు మారుతున్నా, వారివారి వృత్తిలో మార్పులవస్తూ, వారు రకరకాల ఆరోహణ అవరోహణలను గురిఅవుతున్నా, ఏ చలనమూలేకుండా, శాశ్వతమైన తారలుగా చలామణీ అవుతున్నాయి యీ జంతుతారలు!

ప్రస్తుత తమిళంలో, ప్రముఖ తమిళ నిర్మాత శ్రీ దేవర్ కేవలం ఒక ఏనుగు పిల్లను ఆధారంగాచేసికొని పదిహేనురీళ్ళ చిత్రం నిర్మిస్తున్నాడంటే, దానినిబట్టే అర్థంచేసికోవచ్చు-యీ అడవిజంతువులు ఒక్కోసారి అగ్రతారలకన్నా మిన్నగా ప్రేక్షకులను వశ్యంచేసికోగలుగుతాయి!

కాలంమారినా, చరిత్రలో మారని సత్యం యిది!

★

నటి రాజశ్రీకి ఎం. ఎల్. సి. తో పెళ్లి అయింది!

నటి రాజశ్రీ 4 తేది హైదరాబాదులో పెళ్ళిచేసుకున్నది. వరుడు-శాసనమండలి సభ్యుడు శ్రీ పాండురంగం.

తనకు తగినవరుడు లభిస్తే ఆ పెళ్ళాడే స్తానని ఆమె ఆమధ్య ఒక పత్రికకు చెప్పిందట. కానీ అంత అర్జెంటుగా ఆ 'తగినభర్త' దొరుకుతాడని ఆమెకూడా వూహించివుండకపోవచ్చు. ఏమైతేనేం, ఎవరో ఊరూపేరులేని ఆవామహుడ్ని 'ఫలానాతార భర్త'గా చెలామణీ కావటం కన్న స్వతహాగా వ్యక్తిత్వంలేనివాణ్ణి కాకుండా, కాస్త ప్రసిద్ధుణ్ణి, రాజకీయరంగంలో 'గండాగొండి'ని పెళ్ళాడింది రాజశ్రీ.

సినిమా కబుర్లు

పెళ్ళి తర్వాత సినిమాల్లో నటించడం మానేస్తానని అందరు తారలమాదిర్నే రాజశ్రీకూడా చిలకపలుకులు పలికిందట కానీ, ఆమె ఇప్పటికే సినిమారంగానికి చాలావరకు దూరం అయింది. ఏవో రెండుమూడు చిత్రాలు మినహా, అట్టే అవకాశాలు లేవు.

రెడ్డి-నాయుడుబావ

ఎం. ఓ. నాయుడుబావ ఆధునికాంధ్ర సాహిత్యంలో పేరుగలవాడు. అరమరికలు లేని అనురాగానికి వాడు ప్రతీక. 'ఎవరి జల్మంలో ని ఎవరిమోపంటి, సిగ్గొచ్చి పచ్చింది పిలక నాయెంట...' అంటాడు నాయుడుబావ. ఊహించుకోవలసిందే ఆ దృశ్యాన్ని.

అంతటి కమనీయదృశ్యాల సంపుటంగా 'నాయుడు బావ'ను నిర్మిస్తున్నాడు ఎం. ఎస్. రెడ్డి. ఐతే ఈ చిత్రానికి నండూరి వారి నాయుడు బావకు సంబంధంలేదు. దీనికథ రాజశ్రీ రాశాడు. మాటలు, పాటలు మల్లెమాల, సంగీతం సత్యం. నాయుడు బావగా శోభన్‌బాబు, అతని జంటగా జయప్రద, జమున నటిస్తున్నారు. ఇంకా సత్యనారాయణ, రాజబాబు, మోహన్ బాబు, సాక్షి రంగారావు, మమత, జయమాలిని వగైరా తారాగణం వున్నారు. దర్శకుడు పి. చంద్రశేఖరరెడ్డి. ఈచిత్రం అక్టోబరులో విడుదలవుతుందట.

అక్కినేని జన్మదినం

నెల్లూరులో-అక్కినేని ఆర్ట్స్ అసోసియేషన్ వారు ఈ నెల 20 తేదిన అక్కినేని నాగేశ్వరరావు 54వ జన్మదిన వేడుకలు జరిపి, సినిమాపాటలు, ఏకపాత్రాభినయాలు వగైరాల్లో పోటీలు పెడ్తారట. వివరాలు తెలుసుకొనగోరేవారు ఆ సంస్థ కార్యదర్శికి, నియాన్ శీలా మహల్, నెల్లూరు అని రాయవచ్చు.

చంద్రగుప్తలో అలెగ్జాండర్

'చాణుక్య-చంద్రగుప్త'లో అలెగ్జాండర్ ఏమిటి?-అని చాలామంది విమర్శిస్తున్నారు. చంద్రగుప్తకాలంలో అలెగ్జాండర్ ఎక్కడున్నాడు? చరిత్రను వక్రీకరించడం చెయ్యడమే ఇది-అని కొన్ని పత్రికలుకూడా రాశాయి.

చరిత్ర విషయంలో మన సినిమా వాళ్ళది అల్పమైన దృష్టి మాత్రమే సందేహంలేదు. ఐతే ఆమాత్రం కొంత వరకు మినహాయింపు. అలెగ్జాండరు చంద్రగుప్తుడి సమకాలికుడే. వారిద్దరూ కలుసుకొన్నట్టుకూడా చరిత్రలో ఉంది.

పంజాబులో ఉన్న అలెగ్జాండరు సహాయం అర్థించటానికి చంద్రగుప్తుడు వస్తాడు. ఐతే అచక్రవర్తితో ఈ దోవా రాజా తలబిరుసుతనంగా, దాగకుండా వ్యవహరిస్తాడు. అలెగ్జాండరుకు కోపం వస్తుంది. చంద్రగుప్తుణ్ణి తరిమివేయిస్తాడు. ఇదీ చరిత్రలో ఉన్న కథ.

ఈచిన్నసంఘటనకు మన 'చాణుక్య-చంద్రగుప్త'లో చిలవలూ పలవలూ కలిపి,

—కారవ 8 వ పేజీలో

మనిషి కట్టిన గోడలు మనిషే పడగొట్టాలి

గంగడు ఏటిగట్టుకావల పూరిగుడిసెలో ప్రకృతి ఒడిలో పెరుగుతూ చేపలుపట్టడంలో తండ్రికి చేదోడువాదోడుగా వుంటాడు. ఇవతలిబడ్డున సదుగుదెల్లినదిలో విలాసంగా విలిచిన రెండంతస్తుల మేడలో చలమయ్య ముద్దులకొడుకు గోపి గోలికాయలాడుతూ గోల చేస్తుంటాడు. కాలం యీ యిద్దరినీ పూరి బళ్ళో కలిపింది.

మనిషికీ మనిషికీమధ్య యీ అంతరాలెందుకు? ఎవరు కల్పించారు. యీ మురికినీటి పీటిని?

వెనుకబడినతనమా యీ పీటిపేరు?

అట్టడుగునవున్నవాడికి ఆర్థిక సహాయం అందజేస్తే అతని వృద్ధికి ఆకాశమేహద్దు.

సమాజంలోని వెనుకబడిన వర్గాలవారి జీవితాలను పూలబాటలుగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనిషి నిర్మించిన అడ్డుగోడలు మనిషే పడగొట్టుకోవాలి.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల సహకార ఆర్థికసహాయసంస్థ, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సహాయకసంస్థ, మహిళా సహకార ఆర్థిక సహాయక సంస్థ బడుగువర్గాల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాయి. కృషిచేస్తున్నాయి.

జీవితాలు మళ్ళీ మనసారా నవ్వుతున్నాయి.

12/77-78. ఆం. ప్ర. ప్రభుత్వ సమాచార-పౌరసంబంధశాఖ - హైదరాబాదు.

పెండ్లిండ్లు

(2వ పేజీ తరువాయి)

ఉద్యోగి రామకృష్ణ ఎం.ఎస్సీ.ని 31 తేదీ వెల్దాడు పొందూరంగ అన్నదాన సమాజంలో వరిణయం జరిగింది.

*

'ఆదిలక్ష్మి' ప్రొపరైట్రస్ శ్రీ కొల్లా గోపాలకృష్ణమూర్తి కుమార్తె సరస్వతికి, శ్రీ దుర్గా రామకృష్ణకు కుమారుడు శంకరనారాయణతో బి.ఎస్సీ.ని 2 తేదీ ఉత్తరాంధ్ర అగ్రహారంలో పెండ్లి జరిగింది. మద్రాసైన జరిగి

*

వెల్లూరు శ్రీ కదర్ల సుబ్రహ్మణ్యం గుప్త కుమారుడు సూపానరావుకు, శ్రీ మాదాల వీరస్వామి శెట్టి కుమార్తె అరుణ కుమారికి 24తేదీ నివాసంలో అన్నమయి ఇంట వివాహం జరిగింది.

*

పెద్దవక్కలగాపల్లిలో ఉత్తరాంధ్ర పాల్గొని వైద్యరత్న అవార్డు పొందిన నెల్లూరు ఫతేఖాన్‌పేటలోని శ్రీ జగన్నాథ నిరంజనావధాన్యుల కుమారుడు రాధాకృష్ణ మూర్తికి; శ్రీ దేవుల శేషయ్యకుమార్తె కుమారి 24 తేదీ ఇందుకూరుపేటలో వివాహం జరిగింది.

*

పొదిలి సబ్‌రిజిస్ట్రార్‌గా పని చేసి, విశ్రాంతి తీసుకొన్న శ్రీ వి. కృష్ణారావు కుమార్తె హైమావతి వి.ఎస్సు; కరణాలు, ఆడిసైటు శ్రీనువాసులు పొదిలి కమిషనర్ శ్రీ పి. వేణుగోపాలకృష్ణ రాయుడు, మొగళ్ళూరు జడిసియల్ మేజిస్ట్రీటు శ్రీ రామకృష్ణారావు 26 తేదీ వెల్దుర్తి అన్నదాన సమాజంలో వివాహం జరిగింది.

*

నెల్లూరులో సభివంగా వున్న పాత పెంకుటిల్లులో ఒకప్రైవేట కమలాంబిగా ప్రొపరైటరుగా శ్రీ ఆరణి వర్మశాస్త్రమొదలియార్ [తనకుమారుడు రమ్యప్రసాద్‌ను; ఆస్ట్రేలియా శ్రీ ఎస్‌ఏం జయచంద్రమొదలియార్ కు -రైతు పైతిరితో 26 తేదీ ఎర్మెనెట్ ఆఫీసులో పాణిగ్రహణం జరిపారు.

*

నెల్లూరు స్విమ్మింగుపూల్లు మాజీ మేనేజర్ త్రైవెర్గం హోండీరామ్మ - పెంచ్ సైక్లో కాంట్రాక్టర్ త్రైవెర్గం, చెరువుకొస్వారి శ్రీ వి. యోనాదయ్య కుమార్తె క్యా॥ మ ఎం. కాం.కు, వడ్డిపాలెపాడు శ్రీ పి. బాగయ్య కుమారుడు త్రిమూర్తి ఎం. ఎస్సీ.ని 26 తేదీ ఆనకా తియేటర్‌లో వివాహం జరిగింది.

*

భూ వరిమితుల చట్టంతో భూమినే కాకుండా మనశ్శాంతిహరిస్తూ కోల్పోయిన భూస్వామి అంటే స్వీకారు ఆర్. డి. ఆర్ కారమరది శ్రీ అంగుయూరు రెడ్డిశేఖరపెద్ది మునుమనుడాలు, శ్రీ అంగుయూరు వెంకటకృష్ణారెడ్డి కుమార్తె విజయశ్రీకి; చెప్పే తప్పు ఇంజనీరు అని అనుకోడానికి వీలులేని ఆర్. అండ్ బి. అసిస్టెంటు ఇంజనీరు, సర్వీస్ నిరాడంబరుడు శ్రీ వుటుకూరు వెంకటసుబ్బారెడ్డి కుమారుడు రాజేంద్రరెడ్డి 27 తేదీ శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో 'లండ్' వరిణయం గ్రాండుగా జరిగింది.

*

స్టేషనరీ వ్యాపారికాదు, సంగీతసాహిత్య కళాభిమాని శ్రీ గునుపాటి రామన్నాదొర పుత్రుడు కుమార్‌కు; ఇత్తడూరు, శ్రీ రాజా రామ్మూ సహోదరుని పుత్రిక శైలజకు 27 తేదీ అన్నవాడలో కామాక్షి కాలు సన్నిధిన పెండ్లి జరిగింది.

*

కుండ బ్రద్దలుకొట్టిన్టు మాట్లాడే సూళూరుపేట సరుకి మాజీ అధ్యక్షుడు శ్రీ యల్లసిరి రామకృష్ణారెడ్డి తన అన్న వ్యర్థీకు ఆదినారాయణారెడ్డి కుమారుడు తులసీనారాయణారెడ్డిని ఎస్సీ, సూళూరు శ్రీ వి. దశరథరామారెడ్డి తనయ జానకి 31 తేదీ సూళూరుపేట కనకదుర్గ మహాల్‌లో వివాహం జరిపారు.

*

'ఆనర్డ్ ఏజన్సీస్' పేరు యువకులకు సుపరిచితం ఆ మోటార్ పార్టీల వ్యాపారి, వుక్కాహి జనార్దనరావుకు, వర్మతో 2 తేదీ తిరుచానూరులో వివాహం జరిగింది.

*

మాజీ మునిసిపల్ కౌన్సిలరు, బిద్దరుధారి శ్రీ దొంకంవెల్టి కన్నయ్య కుమార్తె హిమలాదేవికి; శ్రీ నూకల కృష్ణయ్య సోదరుడు, ఇంజనీరు శ్రీనివాసులుకు 31తేదీ ప్రకాశంనగర్‌లో వివాహం జరిగింది.

*

రావూరు సమితి మాజీరాజా, రాజకీయ కంట్రాక్టు మంత్రాలు ఎరుగని పెద్దమనిషి శ్రీ మలిరెడ్డి ఆదినారాయణారెడ్డి తనయ, సార్థక నామధేయ విద్యావతి ఎం. ఎ. బి. కావలిసివాసి శ్రీ సి. ఈశ్వరారెడ్డి కుమారుడు, నెల్లూరు న్యాయవాది, జనకా ప్రయోజకుడు శ్రీ కృష్ణారెడ్డికి 2 తేదీ అపురూపంగా వివాహం జరిగింది.

*

స్వయంకృషితో, క్రమశిక్షణ, వ్యాయామ్యతో వృద్ధిలోకివచ్చిన గంగవల్లుం పెద్ద రైతు, సతత ఖద్దరుధారి శ్రీ పెనుబల్లి రామకృష్ణయ్య కుమారుడు, వ్యవసాయ పట్టభద్రుడు దిట్టి కాయిరాయుడిని; ఆత్మకూరు జనసేవకులకు అసిస్టెంటు ఇంజనీరు, శ్రీ పార్థవర్ణి రంగోపాలయ్య కుమార్తె నిర్మలకు 2 తేదీ కస్తూరిదేవి విద్యాలయంలో కమ్మని విందు పెండ్లి జరిగింది. అధికార, అనధికార ప్రముఖులు హాజరై వేడుక తిలకించారు. ★

సినిమా

(7వ పేజీ తరువాయి)

చంద్రగుప్తుడ్ని అలెగ్జాండరుకన్నా గొప్ప వాడ్డిగా చిత్రించి(అవునుమరి, రామారావు పాత్రకదా?) అద్భుతవర్తిత్వ శక్తి 'అల్లరాముడా'కు దణ్ణం పెట్టించేదాకా పోయారు!

అంతటితో పోనిద్దామా? చంద్రగుప్తుని కాలంవాటికి కవిసిసివరుగని ఎన్నోవిషయాలు నందులో దొప్పించారు. అల్లా మలాక్కొట్టి, అలెగ్జాండర్ ఎదుట డాన్సు పాటలో ఇరికించారు. గులాబిపూలను సృష్టించారు. అన్నిటికన్నా చిత్రం-విషం తయారుచెయ్యడానికి గాజాబీరును ఉపయోగించారు.

బాపు 'గోరంతదీపం'

బాపు దర్శకత్వంలో కయారుకాబోతున్న ఒరిజినల్ అందమైన రంగుల చిత్రం 'గోరంతదీపం' ఇందులో శ్రీకర నాయకుడు, వాణిశ్రీ నాయిక.

బాపు చిత్రాలలో ఎప్పుడూ ఏదో ప్రత్యేకత వుంటుంది. ఒక్కొక్కరి 'ముత్యాల ముగ్గులో' మాదిరి—ఆ ప్రత్యేకతను అవుపట్టుకోగల్గుతారు; ఒక్కొక్కరి—'స్నేహం'లో వలె—ఆది పేలవంగా తారుపోతుంది. ఏమైనా దర్శకుడుగా బాపు నిరూపించుకోగల్గకపోలేదు; కాకపోతే ఒక్కసారైనా ఇతడూ విఫలమయ్యాడు. అలా బాపువు విదర్శించినంది ఇంకా మంచి చిత్రాలు-ఇతడు చేయగలడు కూడా. కానీ ఇక్కడ ఇతడు నెరవేర్చే అవకాశాలూ లేవు. కాలుతో కాస్త ప్రయోగాత్మక దృష్టితో చిత్రాలు నిర్మించిన బాపు క్రమేణా వ్యాపారసరళితో కూరుకుపోయాడు. అలే పునరాత్మశక్తి మంది ఉంటోశక్తిగల్గిన వాడు కావడంవల్ల, అందులోనూ ఏదో కొత్తదనం చూపగల్గుతున్నాడు.

'గోరంత దీపం'కూడా ఆ కోవలో చెందిన చిత్రమే. దీ దీపవయిత్ర ముళ్ళపూడి ఈ చిత్రానికి మొదట 'ఆది ముక్కం' అని పేరుపెట్టారు. దాన్నిప్పుడు గోరంతదీపంగా మార్చారు.

సంగీతం మహదేవన్, కెమెరా ఎస్. ఆర్య. రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య, సూర్యకాంతం, వాలం, ముక్కామల—ఈ ముత్యాలముగ్గు తారాగణంతో పాటు జి. వరలక్ష్మి, పాణిరంగారావు, మోహన్‌బాబుకూడా ఇందులోవున్నారు. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది చిత్రకల్పన.

*



ఈ దీపం ఆరిపోయినా
ఈ బంధం తీరిపోవునా?

మాకు మార్గదర్శి, మా శ్రేయోభిలాషి

శ్రీ ఆల్తూరు రామరెడ్డి

బౌతికంగా మమ్ములవీడి సంవత్సరం నిండింది.

10-9-77 న ప్రథమ వర్ధంతి

ఈ సందర్భంలో ఆయన పవిత్రాత్మకు, దివ్యస్మృతికి

ఇవే మా కర్పూర నీరాజనాలు

—బంధుమిత్రవర్గం.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)